మీ ఆత్మీయులలో...స్నేహితులలో... సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక శుభాకాంక్షలు...
విజయభాను ద్వారా అందించండి!
విజయభాను
9-3-17, PITHAPURAM COLONY , VISAKHAPATNAM-530 003
❖ Phone : 2564353, Fax : 0891-2569004

విజయభాను

Star Facilities with Economic Price @999/-
Hotel VB Grand
Centrally located with good hospitality
9-3-17, Beside NH-5, Opp. Automotive Manufacturers, Pithapuram Colony, Visakhapatnam-3 ✆ : 07680-995759, 0891-2750555

విశాఖపట్నం, శనివారం 29-08-2020 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 304 పేజీలు : 8 వెల : 1 రూపాయి

'వైఎస్సార్-వేదాద్రి' ఎత్తిపోతల పథకానికి శ్రీకారం

- గత ప్రభుత్వం సమస్యలను పట్టించుకోలేదు..
- దృఢ సంకల్పంతో ముందడుగు
- రిమోట్ ద్వారా పైలాన్‌ను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

అమరావతి: సమస్యలను గత టీడీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. 'వైఎస్సార్ వేదాద్రి' ఎత్తిపోతల పథకానికి వీడియో లింక్ ద్వారా శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. వేదాద్రి నుంచి మంత్రులు అనిల్‌కుమార్ యాదవ్, పేర్నినాని, కొడాలి నాని, ఎమ్మెల్యేలు సామినేని ఉదయభాను, మొండితోక జగన్‌మోహన్‌రావు, కైలే అనిల్‌కుమార్, మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ, జిల్లా కలెక్టర్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత విజయవాడకు అతి సమీపంలో ఉన్న నందిగామ, వత్సవాయి, పెనుగంచి ప్రోలు, జగ్గయ్యపేట ప్రాంతాలు తాగు, సాగు నీటికి కటకటలాడే పరిస్థితి ఉందన్నారు. ఐదేళ్ల పాటు అధికారంలో ఉండి కూడా ఈ ప్రాజెక్టు చేస్తే మంచి జరుగుతుందని తెలిసినా కూడా గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.

"అధికారంలోకి వచ్చిన వెంటనే 14 నెలల లోపు ఈ ప్రాజెక్టుకు శంకుస్థాన చేశాం. ఫిబ్రవరి 2021 నాటికల్లా ఈ ప్రాజెక్టును పూర్తిచేయాలనే దృఢ సంకల్పం, లక్ష్యంతో ముందుకెళ్తున్నాం. నాగార్జున సాగర్ ఎడమ కాల్వ నుంచి ఈ ప్రాంతానికి అందాల్సిన నీరు అందడం లేదు. దీనికి పరిష్కారంగా ఈ ప్రాజెక్టును చేపట్టాం. ఈ ప్రాంతంలోని 38,627 ఎకరాలకు నీరు అందిస్తాం. డీబీఆర్ బ్రాంచ్ కెనాల్ పరిధిలోని 30 గ్రామాలకు, వాటితో పాటు జగ్గయ్యపేట మున్సిపాలిటీకి కూడా 'వైఎస్సార్ వేదాద్రి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం' ద్వారా నీరు అందిస్తామని" సీఎం వెల్లడించారు. దాదాపు 2.7 టీఎంసీల నీటిని ఈ ప్రాంతానికి అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. రూ.490 కోట్లు ఖర్చు చేస్తున్నామని, ఈ ప్రాజెక్టు ద్వారా నీటి కటకట తీరి, ఈ ప్రాంతానికి మంచి జరగాలని కోరుకుంటున్నానని సీఎం పేర్కొన్నారు.

రైతు బాంధవుడిగా నిలిచారు..

వేదాద్రి ప్రాజెక్టు నిర్మాణానికి సంకల్పించడం ద్వారా రైతు బాంధవుడిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నిలిచారని శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు అన్నారు. ఇది ముఖ్యమంత్రి పెళ్లి రోజు కానుకగా రైతుల కోసం ఈ ప్రాజెక్టును ప్రారంభిస్తున్నట్టుగా జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి దంపతులు నూరు వసంతాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఎన్నో సంవత్సరాలుగా కన్న కలలు ఇప్పుడు నిజం కాబోతున్నాయన్నారు. దివంగత మహానేత వైఎస్సార్ అప్పట్లో ఈ ప్రాంతానికి మేలు చేశారని, మళ్లీ 15 ఏళ్ల తర్వాత ఇప్పుడు మళ్లీ ఈ ప్రాంతానికి మేలు జరుగుతుందన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల ఎకరాకు రూ.10 లక్షల రూపాయల విలువ పెరిగిందని.. రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. రైతు బాంధవుడిగా సీఎం నిలిచిపోతారన్నారు. సీఎం వచ్చిన వేళా విశేషం

[తరువాయి 2లో..

ఏకాంతంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

టీటీడీ ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి

అమరావతి : కోవిడ్ కారణంగా తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలను ఈసారి ఆలయంలో ఏకాంతంగా నిర్వహించనున్నట్లు టీటీడీ ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి తెలిపారు. తిరుమల బ్రహ్మోత్సవాలు సెప్టెంబరు 19 నుండి 27వ తేదీ వరకు జరుగనున్నాయి. కాగా అక్టోబర్‌లో నిర్వహించే నవరాత్రి బ్రహ్మోత్సవాలను అప్పటి పరిస్థితులను బట్టి ఎలా నిర్వహించాలో నిర్ణయిస్తామన్నారు. టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం శుక్రవారం తిరుమలలోని అన్నమయ్య భవనంలో జరిగింది. అనంతరం వైవీ సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడారు. శ్రీవారి వైభవాన్ని విశ్వవ్యాప్తం చేయడంలో భాగంగా కశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు శ్రీవారి ఆలయాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇందులో స్థానిక భక్తులను భాగస్వాములను చేస్తూ దాతల నుండి విరాళాలు సేకరించాలని నిర్ణయించినట్లు చెప్పారు. టీటీడీ ఆదాయం పెంచుకునే ఆలోచనలో భాగంగా ఇకమీదట నగదు, బంగారు డిపాజిట్లలో ప్రతి నెల కొంత మొత్తానికి గడువు తీరేలా బ్యాంకుల్లో జమ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.

బర్డ్ ఆసుపత్రిలో కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స చేసుకున్న వారి కోసం రూ. 5.4 కోట్లతో బర్డ్ పరిపాలన భవనం 3వ అంతస్తులో 50 ప్రత్యేక గదుల నిర్మాణానికి ఆమోదం తెలిపినట్లు చెప్పారు. పాత బ్లాక్‌లో చిన్న పిల్లల ఆసుపత్రిని ప్రారంభించాలని నిర్ణయించామన్నారు. విశాఖ దివ్య క్షేత్రం ఘాట్ రహదారికి వాలు గోడల నిర్మాణానికి రూ.4.95 కోట్లతో ఆమోదం తెలిపామన్నారు. రాష్ట్రంలోని

[తరువాయి 2లో..

వైఎస్సార్‌సీపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే పంచకర్ల

అమరావతి : టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రమేష్‌బాబుకు స్వయంగా కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. తాడేపల్లి లోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఈ కార్యక్రమం జరిగింది. ఎంపీ విజయసాయిరెడ్డి, మంత్రి అవంతి శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. యలమంచిలి, పెందుర్తి నుంచి రమేష్‌బాబు గతంలో ఎమ్మెల్యేగా ఎన్నిక య్యారు. కాగా, అభివృద్ధి వికేంద్రీకరణపై టీడీపీ వైఖరితో విసిగిపోయిన పంచకర్ల మే నెలలోనే పార్టీకి గుడ్ బై చెప్పారు. ఎగ్జిక్యూటివ్ రాజధానిగా విశాఖను అడ్డుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

చంద్రబాబు మమ్మల్ని రెచ్చగొట్టారు: పంచకర్ల

ఉత్తరాంధ్రపై చంద్రబాబు విషం చిమ్ముతున్నారని మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు మనుషులే అభివృద్ధి చెందాలి అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తన అనుచరులతో కలిసి పంచకర్ల రమేష్‌బాబు సీఎం వైఎస్ జగన్ సమక్షంలో శుక్రవారం వైఎస్సార్ పార్టీలో చేరారు. పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ విజయ సాయిరెడ్డి, మంత్రి

[తరువాయి 2లో..

ఫైనలియర్ పరీక్షలు నిర్వహించాల్సిందే

సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: ఫైనలియర్ పరీక్షలు నిర్వహించాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. పరీక్షలు రాయకుండా ఎవరినీ ప్రమోట్ చేయడానికి వీల్లేదని సుప్రీంకోర్టు సూచించింది. సెప్టెంబర్ 30లోపు ఫైనలియర్ పరీక్షలను యథాతథంగా నిర్వహించాలని యూజీసీని ఆదేశించింది. యూజీసీ గైడ్‌లైన్స్‌ను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాల్సిందేనని వెల్లడించింది. అయితే రాష్ట్ర ప్రభుత్వాలు పరీక్షలను

[తరువాయి 2లో..

దేశంలో 61 వేలు దాటిన కరోనా మృతులు

న్యూఢిల్లీ: దేశంలో కరోనా వైరస్ విజృంభిస్తున్నది. కరోనా బాధితులు రోజురోజుకు పెరిగిపోతుండటంతో రోజువారీ కరోనా కేసులు లక్ష మార్కువైపు దూసుకుపోతున్నాయి. నిన్న 75 వేల పాజిటివ్ కేసులు నమోదవగా, ఈరోజు 77 వేల పైచిలుకు రికార్డయ్యాయి. దీంతో 34 లక్షలకు చేరువలో నిలిచాయి. దేశంలో గత 24 గంటల్లో రికార్డు స్థాయిలో 77,266 మంది కరోనా బారినపడగా, 1057 మంది బాధితులు మరణించారు. ఒకేరోజు ఇంత పెద్ద సంఖ్యలో పాజిటివ్ కేసులు, మరణాలు నమోదవడం ఇదే మొదటిసారి. దీంతో దేశంలో ఇప్పటివరకు నమోదైన కరోనా కేసుల సంఖ్య 33,87,501కు చేరింది.

ఇందులో 7,42,023 మది చికిత్స పొందుతుండగా, మరో 25,83,948 మంది బాధితులు కోలుకున్నారు. దేశంలో ఇప్పటివరకు కరోనా వల్ల 61,529 మంది బాధితులు చనిపోయారని కేంద్ర ఆరోగ్య శాఖ ప్రకటించింది.

మాజీ మంత్రి అచ్చెన్నాయుడికి బెయిల్ మంజూరు

అమరావతి : మాజీ కార్మికశాఖ మంత్రి, టీడీపీ నాయకుడు కె. అచ్చెన్నాయుడికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. ఈఎస్ఐ ఆస్పత్రి మందుల కొనుగోలు కుంభకోణంలో అచ్చెన్నాయుడు ఈ ఏడాది జూన్ 12న అరెస్టు అయిన సంగతి తెలిసిందే.

హైకోర్టు బెంచ్ నేడు తీర్పును వెలువరిస్తూ షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. రూ. 2 లక్షలు డిపాజిట్ చేయాల్సిందిగా ఆదేశించింది. అదేవిధంగా దేశం విడిచి వెళ్లొద్దని పేర్కొంది. ఏపీ ఏసీబీ అధికారులు

[తరువాయి 2లో..

ప్లాస్మా దానానికి దాతలు ముందుకురావాలి

ప్లాస్మా దాతలకు రూ.5000/- ప్రోత్సాహకం
జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్

విశాఖపట్నం : విమ్స్ ఆసుపత్రిలో గల 650 పడకలను సెప్టెంబరు ఒకటవ తేది నాటికి వినియోగంలోనికి తీసుకురావాలని జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్ వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన విమ్స్ ఆసుపత్రిని తనిఖీ చేసారు. సిబ్బంది పనితీరు పర్యవేక్షణలో భాగంగా సీ.సీ. కెమోరా పుటేజిని పరిశీలించారు. అనంతరం వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో గల 216 ఐ.సి.యు., 434 ఆక్సిజను సదుపాయలు గల 650 పడకలను పూర్తి స్థాయిలో వినియోగంలో ఉండాలన్నారు. అందుకు కావలసిన సిబ్బందిని, పరికరాలను వెంటనే సమకూర్చుకోవాలన్నారు. ఇటీవల రిక్రూట్ చేసిన అభ్యర్థులకు వెంటనే నియామకపత్రాలు అందజేయాలని తెలిపారు. సిబ్బందిని మూడు షిఫ్టులుగా విభజించి, ప్రతి షిఫ్టుకు ఒకరిని భాద్యునిగా నియమించాలని తెలిపారు. మూడు షిఫ్టులలో నియమించిన సిబ్బంది వివరాలు తనకు అందజేయాలని ఆదేశించారు. అవసరమైన సిబ్బందిని సమకూర్చవలసినదిగా ఆంధ్రా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. అదేవిధంగా గత రెండు నెలలలో కోవిడ్ నుండి కోలుకున్న వారి నుండి ప్లాస్మా సేకరించాలని తెలిపారు. వారికి ప్లాస్మాదానంపై

[తరువాయి 2లో..

బ్యాంకులు గ్రామాల వారీ షెడ్యూలు విడుదల చేయాలి

శ్రీకాకుళం : ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాల్లో భాగంగా అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని ప్రజలు నగదుగా తీసుకొనుటకు బ్యాంకులు తగు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జె నివాస్ అన్నారు. శుక్ర వారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బ్యాంకు అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ప్రభుత్వం అనేక కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రజల సంక్షేమానికి ఆర్థిక సహాయం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమాల క్రింద లబ్దిదారుల బ్యాంకు ఖాతాలలో నేరుగా జమ చేయడం జరుగుతోందని దానిని లబ్దిదారులు బ్యాంకుల నుండి పొందుటకు తగు ఏర్పాట్లు ఉండాలని అన్నారు.

కోవిడ్ దృష్ట్యా బ్యాంకు శాఖలలో ప్రజల రద్దీ ఎక్కువగా ఉండకుండా చూడాలని అందులో భాగంగా గ్రామాల వారీగా షెడ్యూలు ప్రకటించాలని సూచించారు. ఆయా గ్రామాలకు కేటాయించిన తేదీలలో లబ్దిదారులు బ్యాంకుల వద్దకు వచ్చి నగదును పొందగలరని పేర్కొన్నారు. ప్రకటించిన తేదీలను డి.ఆర్.డి.ఓ ఏపిఎంలు స్వయం సహాయక సంఘాల ద్వారా సమాచారం అందిస్తారని చెప్పారు. కోవిడ్ కారణంగా బ్యాంకు శాఖలలో సోడియం హైపోక్లోరైడ్ శానిటైజేషన్ చేయాలని కలెక్టర్ అన్నారు. బ్యాంకుల బయట శానిటైజర్లు ఏర్పాటు చేయాలని, క్రమ పద్ధతిలో లోపలికి కొంత మందిని అనుమతించాలని తెలిపారు. గురు వారం జిల్లాలో 8 వందల పాజిటివ్ కేసులు రాగా దాదాపు 3 వందల కేసులు శ్రీకాకుళం పట్టణం నుండి వచ్చాయని పేర్కొంటూ కోవిడ్ వ్యాప్తి స్థాయిని తెలిపారు. ప్రతి ఉద్యోగి మాస్కుతో పాటు ఫేస్ షీల్డు ధరించడం సురక్షితమని అన్నారు. భౌతిక దూరానికి తగిన ఏర్పాట్లు ఉండాలని, శానిటైజేషన్ చేసుకోవాలని చెప్పారు. బ్యాంకుల పని వేళలను ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు మాత్రమే ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. బ్యాంకు సిబ్బందికి పరీక్షలు చేయించాలని లీడ్ బ్యాంకు మేనేజర్ కోరగా లక్షణాలు ఉన్నవారి జాబితా ఇవ్వాలని సూచించారు. కంటైన్మెంటు జోన్లలో వైరస్ సోకి, వెళ్ళినప్పటికి తెలియని స్థితిపై సర్వే నిర్వహించుటకు చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో యూనియన్ బ్యాంకు డిజిఎం కె.కృష్ణయ్య, లీడ్ బ్యాంకు మేనేజర్ జి.వి.బి.డి. హరిప్రసాద్, స్టేట్ బ్యాంకు రీజనల్ మేనేజర్ ఏ.వి.ఎస్.ఎస్. ప్రసాద్, డిసిసిబి సి.ఇ.ఓ డి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణతోనే రెల్లి కులస్తుల అభివృద్ధి సాధ్యం

-వర్గీకరణ లో మూడు శాతం కల్పించాలి

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెల్లి కుల సంక్షేమ సేవా సంఘం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్. చెన్నా గౌరీ శంకర్

విశాఖ సిటీ: ఎన్నో ఏళ్లుగా దళితుల్లో అట్టడుగు స్థాయిలో అణగారిన వర్గంగా అభివృద్ధికి నోచుకోని రెల్లి కులస్తుల అభివృద్ధి జరగాలంటే తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రెల్లి కుల సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విశాఖపట్నం, చిన్న వాల్తేర్ లోని రెల్లివీధి గ్రామ ప్రెసిడెంట్ డాక్టర్. చెన్నా గౌరీశంకర్ కోరారు. ఇటీవల సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణపై చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా డాక్టర్. చెన్నా గౌరీ శంకర్ స్వాగతించారు. 2005కు ముందు చేపట్టిన ఎస్సీ వర్గీకరణ వల్ల రెల్లి కులస్తులకు ఎంతో కొంత న్యాయం జరిగిందన్నారు. కానీ ప్రస్తుతం ఉన్న సందర్భాలను బట్టి ఎక్కువ మంది రెల్లి కులస్తులు అన్ని రంగాల్లో అన్ని అర్హతలు ఉన్న వారు ఉన్నా కూడా సరైన రిజర్వేషన్లు లేక వివిధ రంగాల్లో వెనుకబడి పోతున్నారన్నారు. ప్రస్తుతం రెల్లి కులస్తుల్లో కూడా బాగా చదువుకున్నా నిరుద్యోగులుగా మిగిలి పోతున్నారన్నారు. కనీసం మూడు శాతంగా ఎస్సీ వర్గీకరణ లో రెల్లి కులస్తులకు రిజర్వేషన్ కేటాయించాలని ఈ సందర్భంగా డాక్టర్. చెన్నా గౌరీ శంకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇంతకు మునుపు ఉన్నట్లు రెల్లిలకు ఉమెన్ రిజర్వేషన్ ను రెల్లి కులస్తుల జనరల్ కేటగిరీ గా మార్చాలని, ఒకవేళ రెల్లి కులస్తులకు కేటాయించిన సీట్లు, వివిధ రంగాల్లో నిండక పోయినట్లయితే వాటిని రెల్లి కులస్తుల బ్యాక్ లాగ్ పోస్టులుగా కేటాయించాలన్నారు. రెల్లి కులస్తులు రాజకీయ, సామాజిక, విద్య, ఉద్యోగ వివిధ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే తప్పనిసరిగా ఎస్సీ వర్గీకరణ చేసి, వాటిలో మూడు శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డిని డాక్టర్. చెన్నా గౌరి శంకర్ ఈ సందర్భంగా కోరారు.

ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి

సంయుక్త కలెక్టర్ ఆర్.శ్రీరాములునాయుడు

శ్రీకాకుళం : జిల్లాలోని ఉపాధిహామీ పథకంలో మెటీరియల్ కాంపోనెంట్ క్రింద సాధించాల్సిన పనుల ప్రగతిపై ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేయాలని జిల్లా సంక్షేమ, ఆసరా సంయుక్త కలెక్టర్ ఆర్.శ్రీరాములునాయుడు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం జె.సి ఛాంబర్ లో జిల్లా నీటియాజమాన్య సంస్థ, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా విభాగం కార్యనిర్వాహక ఇంజినీర్లతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జె.సి మాట్లాడుతూ ఉపాధిహామీ పథకంలో మెటీరియల్ కాంపోనెంట్ క్రింద జిల్లాలోని గ్రామ సచివాలయాలు, వై.యస్.ఆర్.ఆరోగ్య కేంద్రాలు, రైతు భరోసా కేంద్రాల నిర్మాణపు పనులను చేపట్టవలసి ఉందన్నారు. ఇందుకు అవసరమైన ముందస్తు ప్రణాళికలను (యాక్షన్ ప్లాన్) అధికారులు సిద్ధం చేయాలని సూచించారు. జిల్లాలో గిరిజన ప్రాంతాలలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ద్వారా చేపడుతున్న పనుల వివరాలను ముందుగా తెలుసుకోవాలని, ఆ పనులు మినహా జిల్లాలోని మిగిలిన అన్ని పనులను సకాలంలో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకు జిల్లాలో చేపట్టవలసిన పనుల ప్రగతిపై ప్రణాళికలు వేయాలని, వాటిని ఎన్ని రోజులలో పూర్తిచేస్తారనే విషయంపై స్పష్టత ఇవ్వాలని పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితిల్లోనూ అనుకున్న సమయానికి పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ అదనపు పథక సంచాలకులు పి.లక్ష్మీపతి, పంచాయతీ రాజ్ శాఖ శ్రీకాకుళం, టెక్కలి, పాలకొండ కార్య నిర్వాహక ఇంజినీర్లు, గ్రామీణ నీటి సరఫరా విభాగం కార్యనిర్వాహక ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల కోసం 108 అత్యవసర సేవలు

సంయుక్త కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు

శ్రీకాకుళం : జిల్లాలోని చిన్నారుల కోసం ప్రత్యేకంగా 108 అత్యవసర సేవలు ప్రారంభమయినట్లు సంయుక్త కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన బంగ్లాలో వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ రూపొందించిన 108 అత్యవసర సేవల గోడపత్రికను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. యం.చెంచయ్య, 108 వాహనాల జిల్లా మేనేజర్ పి.వెంకట రమణలతో కలిసి జె.సి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాలో 108 అత్యవసర సేవల వాహనాలు పెద్దలకు మాత్రమే వినియోగించడం జరిగిందని, ప్రస్తుతం చిన్నారుల కోసం ప్రత్యేకంగా రెండు 108 వాహనాలు జిల్లాకు రావడం విశేషమన్నారు. ఈ వాహనాలు మాతా, శిశు మరణాలు ఎక్కువగా ఉన్న టెక్కలి మరియు పాలకొండ రెవిన్యూ డివిజన్లకు కేటాయించడం జరిగిందని చెప్పారు. ప్రత్యేకంగా చిన్నారుల కోసం ఏర్పాటుచేసిన 108 వాహనాలు ప్రసూతి కేంద్రం మరియు నవజాత శిశు సంరక్షణ కేంద్రాలకు అనుసంధానం చేయబడ్డాయని ఆయన స్పష్టం చేసారు.

ఈ 108 వాహనాల్లో చిన్నారుల కోసం వెంటిలేటర్, ఆక్సిజన్, నవజాత శిశువులకు కోసం ప్రత్యేకమైన పెట్టె మరియు అవసరమైన మందులు ఇందులో ఉంటాయని జె.సి వివరించారు. ఈ వాహనాల వలన జిల్లాలో మాతా, శిశు మరణాల సంఖ్య తగ్గుముఖం పడుతుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేసారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. యం.చెంచయ్య, 108 వాహనాల జిల్లా మేనేజర్ పి.వెంకటర మణ, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్స్ పి.తిరుపతిరావు, ముకుందరావు, లక్ష్మణరావు, అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

'వైఎస్సార్-వేదాద్రి' ఎత్తిపోతల పథకానికి శ్రీకారం

కారణంగా మంచిగా వర్షాలు పడ్డాయని, నీళ్లు అందుతున్నాయన్నారు. పెళ్లి రోజున ప్రారంభం అవుతుంది కాబట్టి, ఈ ప్రాజెక్టు తనకు ఎప్పటికీ గుర్తు ఉండిపోతుందని సీఎం వైఎస్ జగన్ వ్యాఖ్యానించారు.

కృష్ణానదిపై జగ్గయ్యపేట మండలం వేదాద్రిలో నిర్మించనున్న 'వైఎస్సార్- వేదాద్రి ఎత్తిపోతల పథకానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. ఆయన శుక్రవారం తన క్యాంప్ ఆఫీస్‌లో రిమోట్ ద్వారా పైలాన్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం కృష్ణా జిల్లాలో సమస్యలను పట్టించుకోలేదన్నారు.14 నెలల కాలంలోనే వేదాద్రి ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టామని, 2021 ఫిబ్రవరి కల్లా వేదాద్రి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తామని సీఎం తెలిపారు. ఈ పథకం ద్వారా జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాలకు సాగునీరు అందుతుందన్నారు. రూ.491 కోట్ల వ్యయంతో 2.7 టీఎంసీల నీటి సామర్థ్యంతో ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టామని సీఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు.

వేదాద్రి గ్రామంలో ఎత్తిపోతల పథకానికి మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొడాలి నాని, పేర్ని నాని పాల్గొన్నారు. వారికి స్థానిక ఎమ్మెల్యే, విప్ సామినేని ఉదయభాను స్వాగతం పలికారు. ఈ ఎత్తిపోతల పథకంతో జగ్గయ్యపేట నియోజకవర్గం సస్యశ్యామలం కానుంది. జగ్గయ్యపేట మండలంలో 8 గ్రామాలు, వత్సవాయి మండలంలో 10 గ్రామాలు, పెనుగంచిప్రోలు మండలంలో 10 గ్రామాల్లో 38,607 ఎకరాలకు సాగునీరు అందనుంది.

ఏకాంతంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

దేవాదాయశాఖ, టీటీడీ, వివిధ ధార్మిక సంస్థలు నిర్వహిస్తున్న వేద పాఠశాలలను ఒకే గొడుగు కిందకు తెచ్చి వేద విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో కామన్ సిలబస్ తయారుచేసి సంహిత (10వ తరగతి), మూలము (ఇంటర్ మీడియేట్) పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్ ఇవ్వాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. కోవిడ్ సమయంలో కూడా ప్రాణలకు తెగించి పని చేస్తున్న టీటీడీ ఉద్యోగులకు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ అమలు చేయాలని నిర్ణయించామన్నారు. కరోనా బారిన పడిన టీటీడీ ఉద్యోగులు ప్రైవెట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకుంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం బిల్లులు చెల్లించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు.

కోవిడ్ కారణంగా శ్రీవారి ఆర్జిత సేవలు రద్దు చేయడం వలన ఇప్పటికే ఉదయాస్తమాన సేవ, వింశతి వర్ష దర్శిని పథకాల టికెట్లు బుక్ చేసుకున్న భక్తులకు ప్రొటోకాల్ విఐపి బ్రేక్ దర్శనం కల్పించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తిరుమలలో పర్యావరణ పరిరక్షణ కొరకు సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్‌ను కొత్త టెక్నాలజితో అభివృద్ధి చేయనున్నటలు చెప్పారు. ఇందుకోసం టీటీడీ పాలక మండలి సభ్యురాలు సుధా నారాయణ మూర్తి కోటి రూపాయలు విరాళం ప్రకటించారన్నారు. బయో డిగ్రేడబుల్ తడి చెత్త నుండి వచ్చే సేంద్రియ ఎరువును విక్రయించడానికి లైసెన్స్ తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. లాభం లేకుండా రైతులకు ఈ ఎరువు అందిస్తామన్నారు. ఈ సమావేశంలో ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, ధర్మకర్తల మండలి సభ్యులు డి.దామోదర్‌రావు, డా. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి, మేడా మల్లికార్జునరెడ్డి, డా.నిశ్చిత పాల్గొన్నారు.

మాజీ మంత్రి అచ్చెన్నాయుడికి బెయిల్ మంజూరు

అచ్చెన్నాయుడిని అరెస్టు చేయడానికి రెండు రోజుల ముందే ఆయన ఆపరేషన్ చేయించుకున్నారు. ఈ నేపథ్యంలో హైకోర్టు ఆదేశాల మేరకు జులైలో గుంటూరులోని రమేష్ ఆస్పత్రికి తరలించారు. అక్కడే జ్యూడిషియల్ రిమాండ్‌లో ఉన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే పంచకర్ల

అవంతి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ.. ఐదు నెలల క్రితమే టీడీపీ సభ్యత్వానికి రాజీనామా చేశా. అభివృద్ధి వికేంద్రీకరణకు వ్యతిరేకంగా ధర్నాలు చేయాలని చంద్రబాబు రెచ్చగొట్టారు.

మా ప్రాంతానికి వ్యతిరేకంగా ఉండలేక పార్టీని వీడాం. అభివృద్ధి వికేంద్రీకరణపై సీఎం వైఎస్ జగన్ నిర్ణయాన్ని స్వాగతించాం. సీఎం నిర్ణయాన్ని రాష్ట్ర ప్రజలంతా స్వాగతించారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు ఇంకా చాలా మంది టీడీపీ నేతలు వైఎస్ఆర్‌సీపీలోకి వచ్చే పరిస్థితి ఉంది. లోకేష్ నాయకుడిగా పనికిరాడని టీడీపీ నేతలంతా చెప్పాం. దొడ్డిదారిన లోకేష్‌ను మంత్రిగా చేసి పెత్తనం చెలాయించేలా చేశారు. సీఎం జగన్ అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. ఉత్తరాంధ్రకు మంచి రోజులు వచ్చాయి'అని పేర్కొన్నారు.

ఫైనలియర్ పరీక్షలు నిర్వహించాల్సిందే

వాయిదా వేయవచ్చని తెలిపింది. కరోనా మహమ్మారి నేపథ్యంలో విపత్తు నిర్వహణ చట్టం ప్రకారం ఈ పరీక్షలను వాయిదా వేయవచ్చని వెల్లడించింది. కరోనా నేపథ్యంలో ఫైనలియర్ పరీక్షలు లేకుండావిద్యార్థులను పై తరగతులకు ప్రమోట్‌చేయాలని దాఖలైన పిటిషన్లను జస్టిస్ అశోక్ భూషణ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం కొట్టివేసింది. పరీక్షలు నిర్వహించకుండా ఇంటర్నల్ అసెస్‌మెంట్ లేదా గంతో నిర్వహించిన పరీక్షల ఆధారంగా విద్యార్థులను పై తరగతులకు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రమోట్ చేయడానికి వీల్లేదని స్పష్టం చేసింది. ఒకవేళ సెప్టెంబర్ 30 తర్వాత పరీక్షలు నిర్వహించాలనుకుంటే రాష్ట్రప్రభుత్వాలు యూజీసీని సంప్రథించాలని సూచించింది.

ప్లాస్మా దానానికి దాతలు ముందుకురావాలి

అవగాహన కల్పించాలని తెలిపారు. అందుకు గాను విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ప్లాస్మా దానం చేసిన వారికి ప్రోత్సాహక బహుమతిగా ప్రభుత్వం అందిస్తున్న అయిదు వేల రూపాయలను మొత్తాన్ని ఏర్పాటు చేయవలసినదిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారికి తెలిపారు. కె.జి.హెచ్., ఇ.ఎన్.టి.,రాణి చంద్రమతి దేవి ఆసుపత్రి., ప్రాంతీయ కంటి ఆసుపత్రులలో గల 300 పడకలను తక్కువ రిస్క్ గల పేషెంట్లకు కేటాయించి వైద్యం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విమ్స్ డెరెక్టరు డా. వరప్రసాద్, ఆంధ్రా మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డా. సుధాకర్, కె.జి.హెచ్. సూపరిండెంటింగు ఇంజనీరు , ఇంచార్జి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి విజయలక్ష్మి పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ కు ప్రజాభిప్రాయం తప్పనిసరి

- కేంద్ర ప్రభుత్వ నూతన పర్యావరణ విధానంతో ఆదివాసీలకు ముప్పు

- గిరిజన హక్కులు, చట్టాలు రక్షణ ఉద్యమించాలి

- కేంద్ర, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖలు జోక్యం చేసుకోవాలి

విశాఖపట్నం : కరోన తో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే పర్యావరణ పరిరక్షణ పేరుతో కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన పర్యావరణ ముసాయిదా కార్పొరేట్ సంస్థల అభివృద్ధి కోసం ఆదివాసీ చట్టాలను కేంద్ర ప్రభుత్వం త్రుంగలో తొక్కిందని మాజీ ఐ.ఎ.ఎస్ అధికారి ఇఏఎస్ శర్మ గారు అన్నారు. గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. పి.అప్పలనర్స అధ్యక్షత ను వెబ్ నార్ (ఆన్ లైన్ సెమినార్) ను నిర్వహించారు. వెబ్ నార్ కు ముఖ్య వక్త మాజీ ఐ.ఎ. ఎస్ అధికారి ఇ.ఎ. ఎస్ శర్మ గారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఉన్న హక్కులను, చట్టాలను అమలు చేయవలసిన బాధ్యత ప్రభుత్వాలపై వున్నదని,ఈజీ డుయింగ్ బిజినెస్ పాలసీ పేరుతో కార్పొరేట్ సంస్థలకు దాసోహం కావడం చట్టవ్యతిరేకమైనదని అన్నారు.పర్యావరణ అంచనా వేసి, ప్రజాభిప్రాయం సేకరించిన అనంతరం ప్రభుత్వం పర్యావరణ అనుమతి ఇచ్చేదాని, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పర్యావరణ విధానంలో వీటిని అక్కర్లేదన్న పేర్కొన్నారాని, పర్యావరణ విధానం అమలైతే ముఖ్యంగా గిరిజనులు నష్ట పోతారని అన్నారు.

పర్యావరణ విధాన ముసాయిదా లో గిరిజనుల కోసం కనీసం ప్రస్తావన లేదని, గిరిజన ప్రాంతాల్లో గిరిజన గ్రామ సభ అనుమతి ఆమోదం లేకుండ ఎటువంటి ప్రాజెక్ట్ ను నిర్మించారద్దని పేర్కొన్న పీసా, అటవీ హక్కుల చట్టాన్ని కూడ ప్రస్తావించలేదని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఇందిర గాంధీ ప్రభుత్వం 48(ఏ) తీసుకువచ్చి పర్యావరణ మంత్రిత్వశాఖ ను ఏర్పాటు చేశారని, పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 కు విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వ పర్యావరణ విధాన ముసాయిదా 2020 ఉందని విమర్శించారు. పరిశ్రమ అధిపతి, ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు కమ్మకై కార్పొరేట్ సంస్థ లకు అనుకూలంగా నిబంధనలు మార్పు చేసారని, పర్యావరణ అనుమతులు లేకపోయినా విశాఖలో ఎల్.జి.ఫర్మ్ విస్తరణ కు ప్రభుత్వాలు అనుమతి ఇవ్వడం తో ప్రజల ప్రాణాలకు ముప్పు వచ్చిందని దుయ్యబట్టారు.

లెట్ రైట్ ముసుగులో బాక్సైట్ ను అక్రమంగా తరలిస్తున్న సరుగుడు మైనింగ్ మాఫియాపై పిర్యాదు చేసిన చర్య తీసుకోవడం లో నిర్లక్ష్యంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని, పైగా కొంతమంది గిరిజనులను బినామిగా మార్చేరని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నూతన పర్యావరణ విధాన ముసాయిదా 2020 పై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల గిరిజన సంక్షేమ శాఖ జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ చైర్మన్, మాజీ ఎంపీ డాక్టర్ మీడియం బాబూరావు మాట్లాడుతూ పర్యావరణ విధాన ముసాయిదా బిల్లును రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకంగా పోరాటం చేయాలని, ఇప్పటికే గిరిజన ప్రాంతాల్లో నిర్మిస్తున్న ప్రాజెక్ట్ వల్ల గిరిజనులు నిర్వాసితులుగా మరిపోతున్నారని,కనీసం పునరావాసం కల్పించడంలో తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. దేశ అభివృద్ధి పేరుతో ఆదివాసీ ప్రాంతాల్లో భారీ ఎత్తున పరిశ్రమ లు నిర్మిస్తున్న ప్రభుత్వాలు ఆదివాసీల అభిప్రాయంకు విలవ్వకుండా చేయడం ముసాయిదా లో ప్రధాన లక్ష్యంగా ఉందని అన్నారు.ఇప్పటికే టూరిజం, ఇతర ప్రాజెక్ట్ వల్ల గిరిజన ప్రాంతాల్లో గిరిజనేతరుల చొరబడి భూమిని అక్రమించారని, భవిష్యత్ లో పర్యావరణ విధాన ముసాయిదా అమలైతే అడవి నుండి ఆదివాసీల ను గెంటేసి సహజ వనరులను దోచుకున్నారని అన్నారు.గిరిజన సంస్కృతి, ఆచార వ్యవహారాలను నాశనం అవుతుందని ఆరోపించారు. గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అప్పలనర్స మాట్లాడుతూ పర్యావరణ విధాన ముసాయిదా బిల్లుపై విస్తృతంగా చర్చ జరగాలని, ఆదివాసీల కు నష్టం జరిగే ముసాయిదా కు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు.

యానాంలో 55 కరోనా

పాజిటివ్ కేసులు నమోదు

యానాం : నియోజకవర్గంలో శుక్రవారం కొత్తగా 55 కరోనా పాజిటివ్ కేసులు నమోదయినట్లు అధికారులు తెలిపారు.

ఈ కొత్తగా నమోదైన వాటితో మొత్తం ఇప్పటివరకు సంఖ్య 800 వరకు చేరినట్లు తెలిపారు .వీటిలో 546 మంది వైరస్ నుండి కోలుకొని డిశ్చార్జ్ అయ్యారని,234 మంది చికిత్స పొందుతున్నారని , 20 మంది వైరస్ బారిన పడి మరణించినట్లు తెలిపారు.

కొత్తగా నమోదైన ప్రాంతాలను అప్రమత్తం చేసి పారిశుద్ధ్య పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

పుదుచ్చేరి వ్యాప్తంగా ఇప్పటివరకు 13024 మంది కి వైరస్ ఓపెన్ అట్లు తెలిపారు .8080 మంది వైరస్ నుండి కోరుకున్నారని ,2281 మంది చికిత్స పొందుతున్నారని ,2464 మంది హోమ్ ఐసోలేషన్ లో ఉన్నారని ,199 మంది మరణించారని ,70226 మందికి వైరస్ నిర్ధారణ పరీక్షలు చేయగా 55823 మందికి నెగటివ్ ఫలితాలు వచ్చినట్లు తెలిపారు .

60వ వార్డులో మాస్కులు, శానిటైజర్ లు పంపిణీ

ములగాడ : పశ్చిమ నియోజకవర్గం 60వ వార్డులో యువ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, భారతీ పెళ్లి రోజు సందర్భంగా 60వ వార్డ్ వైఎస్ఆర్సీపీ కార్పొరేటర్ అభ్యర్థి పీవీ సురేష్ ఆధ్వర్యంలో మాస్కులు, శానిటైజర్లను పంపిణీ చేశారు. శుక్రవారం వార్డులోని శ్రీహరిపురం మహాత్మాగాంధీ వ్యాపార సముదాయం ఆవరణలో వైకాపా నేత పొట్టి మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా భారీ కేక్ ను కటింగ్ చేసి ముఖ్యమంత్రి జగన్ కు శుభాకాంక్షలను తెలిపారు. అనంతరం శానిటైజర్, మాస్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వార్డ్ వైకాపా కార్పొరేటర్ అభ్యర్థి డాక్టర్ పి. వి. సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ను అర్హులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం కారోన మహమ్మారి వలన ఎంతోమంది ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని, అయితే దీనిపై అవగాహన లేక ప్రాణాలమీదకు తెచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వం అమలు చేస్తున్న నిబంధనలు పాటించాలని, ముఖానికి మస్కులను, నిత్యం శాని టైజర్లను వినియోగించి,పరిశుభ్రంగా ఉంటూ, భౌతికదూరం పాటించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో వార్డు వైయస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఉద్దా భాస్కర రావు ,మల్ల ధనలతా, సి ఓ మహా దేవి, గొల్ల రాజు, అనిల్, కామాక్షి, శివలక్ష్మి, బుజ్జి ,శ్రీను, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైయస్సార్ తోట బడి కార్యక్రమంలో రైతులకు అవగాహన

భీమునిపట్నం : భీమిలి మండలం లోని అమనాం చెప్పాడు గ్రామాలలో ఉద్యానవన శాఖ వారు శుక్రవారం వైయస్సార్ తోట బడి కార్యక్రమాన్ని నిర్వహించారు ఇటీవల కొబ్బరి మరియు ఇతర పంటలు విపరీతంగా నష్ట పరుస్తున్న సర్పిలాకార తెల్ల దోమ ను నివారించే సమగ్ర పద్ధతులపై అవగాహన కల్పించడానికి నిర్వహించిన కార్యక్రమానికి ఉద్యాన సహాయ సంచాలకులు టీ శైలజ మరియు ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం సత్తిబాబు లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ కొబ్బరిలో విపరీతంగా నష్టాలు కలుగజేసిన రు గోస్ తెల్ల దోమ నివారణకు వేప నూనె 1500 పి పి ఎం గాఢత ను ఐదు మిల్లీ లీటర్ నీటిని కలిపి 15 రోజుల వ్యవధిలో మూడు సార్లు పిచికారి చేయాలని అన్నారు కె శైలజ మాట్లాడుతూ సహజమైన పద్ధతులలో డైకో గ్రై సా వంటి బధనికలు ఇసారియా వంటి మిత్ర శీలింద్రాలను ఉపయోగించి రూ గోస్ తెల్ల దోమ ను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహించిన ఉద్యాన అధికారి జి రాధిక మాట్లాడుతూ ఉద్యాన శాఖ అందించే అన్ని రాయితీలను రైతు భరోసా కేంద్రాల ద్వారా వినియోగించుకోవచ్చని తెలిపారు.

ఉద్యాన పంటల పై అవగాహన కార్యక్రమాలు ప్రతి శుక్రవారం వైయస్సార్ తోట బడి కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం రైతులందరికీ పసుపు రంగు జిగురు అట్టలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రవంతి వాసంతి భువన ప్రత్యూష గ్రామ వ్యవసాయ ఉద్యాన సహాయ కులు చిట్టి బాబు దంతులూరి వెంకటరమణ రాజు, కొయ్య నరసింహులు వేంపాడు సూరి బాబు కందివలస రమణ రైతులు పాల్గొన్నారు.

రోజుకు ఒక అలంకరణ దర్శనమిస్తున్న చోడవరం స్వయంభూ విఘ్నేశ్వరుడు



కుంకుమ సహిత పుష్పాలంకరణ లో ఉన్న స్వామివారికి పూజలు నిర్వహిస్తున్న ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతిరావు

చోడవరం : గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చోడవరం పట్టణంలోని స్వయంభు విగ్నేశ్వర స్వామి వారు రోజు కోట అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం నాడు కార్యసిద్ధి విగ్నేశ్వర స్వామి వారు కుంకుమ సహిత పుష్పాలంకరణ లో దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతిరావు ఆధ్వర్యంలో విఘ్నేశ్వర స్వామి వారికి విశేష అలంకరణ నిర్వహించి అనంతరం స్వామివారికి శేష పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. జిల్లాలోనే మరో కాణిపాకంగా పేరొందిన చోడవరం స్వయంభు విగ్నేశ్వరుని దర్శించుకునేందుకు పరిసర ప్రాంత ప్రజలతోపాటు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చి కార్య సిద్ధి విఘ్నేశ్వర స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు.

కారులో ప్రసవించిన మహిళ

తల్లి, బిడ్డ క్షేమం

కంచరపాలెం : పురిటి నొప్పులతో బాధపడుతున్న మహిళను బందువులు కారులో ఆస్పత్రికి తరలిస్తున్న క్రమంలో మహిళా ప్రసవించింది. ఇందుకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం సాయంత్రం 4 గంటల సమయంలో ఎన్.ఏడీ కూడలి నుండి ఊర్వశి కూడలి జాతీయ రహదారి మీదుగా పురిటి నొప్పులతో బాధపడుతున్న మహిళను బంధువులు కారులో ఆస్పత్రికి తరలిస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల కూడలి వద్దకి వచ్చేసరికి పురిటి నొప్పులు తీవ్రం కావడంతో కారుని సమీ పంలో నిలిపివేశారు. దీంతో ఆమె కారులోనే ప్రసవించింది. ఆమె మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉండటంతో అంత ఊపిరి పీల్చుకున్నారు.

వెస్ట్ జోన్ ఏసీపీ స్వరూపరాణి బదిలీ

కంచరపాలెం : వెస్ట్ సబ్ డివిజన్ ఏసీపీ జి. స్వరూపరాణి ని మంగళగిరి హెడ్ క్వార్టర్ కిఅటాచ్ చేస్తూ పోలీస్ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గత ఏడాది 2019 జూలై నెలలో విధుల్లో చేరిన ఆమె అంతకు ముందు గుంటూరు సిఐడి విభాగం లో డిఎస్పి గా విదులు నిర్వహించారు. వెస్ట్ సబ్ డివిజన్ ఏసీపీ స్వరూపరాణి బాధ్యతలు స్వీకరించిన ఆమే మహిళ లకు చట్టాలపై పూర్తి స్థాయి లో అవగహన కల్పించేందుకు అవగహన సదస్సులు నిర్వహించారు. మహిళ ల ఫిర్యాదుపై తక్షణం స్పందించి సిబ్బందిని అప్రమత్తం చేసేవారు. అదేవిధంగా కోవిడ్ విధుల్లో సమర్థవంతంగా విదులు నిర్వహించిన ఆమే ఎల్జీ ఫాలీమర్స్ ఘటనలో కీలకంగా వ్యవహరించారు. ఇటివలే ఆమేకు అడిస్నల్ ఎస్పి గా పదోన్నతి లబించడంతో ఆమెను మంగళగిరి హెడ్ క్వార్టర్ కిఅటాచ్ చేసినట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఆనారోగ్యంతో ఆమె గత కొన్ని రోజులనుండి సెలవులో వున్నారు.

తగ్గని కొవిడ్ జోరు

విశాఖపట్నం : జిల్లాలో కొవిడ్ జోరు కొనసాగుతోంది. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో కేసులు పెరుగుతున్నాయి. జిల్లావ్యాప్తంగా 593 కేసులు నమోదయ్యాయని, ఆరుగురు మృతి చెందారని ఏఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ పి.వి.సుధాకర్ తెలిపారు.

సీఎం జగన్.. నిరుపేదల ఆశాజ్యోతి

39వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి కొల్లి సింహాచలం

సీఎం జగన్.. వివాహ దినోత్సవం సందర్భంగా నిరుపేదలకు, వృద్ధులకు.. దుప్పట్లు పంపిణీ.. ఘనంగా అన్నదానం

విశాఖపట్నం : విశాఖ, వన్‌టౌన్ 39వ వార్డులో సీఎం జగన్ వివాహ దినోత్సవం సందర్భంగా.. విశాఖ దక్షిణ నియోజకవర్గం 39వవార్డు కార్పొరేటర్ అభ్యర్థి కొల్లి సింహాచలం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వివేకానంద వృద్ధాశ్రమంలోని వృద్ధులకు, నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఘనంగా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్లి సింహాచలం మాట్లాడుతూ.. సీఎం జగన్ 'నిరు పేదల ఆశాజ్యోతి' అని కొనియాడారు. నిరుపేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ.. దేశానికే.. ఆదర్శప్రాయంగా నిలిచారని కొనియాడారు.

ఆయన ఇటువంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆయన కుటుంబం అంతా సంతోషంగా ఉండాలని, రాష్ట్ర ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, సోంబాబు, మణి, ఉమాదేవి పాల్గొన్నారు.

దివ్యాంగ చేయూత ద్వారా ఒకొక్క దివ్యాంగునికి రూ.20,000 ఇవ్వాలి

అచ్యుతాపురం : ప్రభుత్వం దివ్యాంగ చేయూత ద్వారా ఒకొక్క దివ్యాంగునికి రూ. 20000 ఇచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని శ్రీ స్వామి వివేకానంద వికలాంగుల అసోసియేషన్ మేరుగు నూకారాజు కోరారు . శుక్రవారం విశాఖలో జిల్లా అధ్యక్షులు డేవిడ్ రాజు ఆద్వర్యంలో జరిగిన వికలాంగుల హక్కుల పోరాట సమితి 14 వ వార్షికోత్సవాలులో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు.

కానీ పూట గడవని పరిస్థితులలో ఉన్న దివ్యాంగులకు ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడం బాధకరమన్నారు. ఇప్పటికైనా దివ్యాంగులను ఆర్థికంగా ఆదుకోవాలన్నారు.

ప్రజలపై భారాలు వేసే మోడీ విద్యుత్ సంస్కరణలను త్రిప్పికొట్టండి

విద్యుత్ అమరవీరుల సభలో వామపక్ష పార్టీలు పిలుపు

విశాఖపట్నం : నరేంద్రమోడీ నాయకత్వంలో ఉన్న కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణలను యావత్ ప్రజానీకం త్రిప్పికొట్టాలని వామపక్ష పార్టీల నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. నేడు విద్యుత్ అమరవీరుల 20వ వర్ధంతి సందర్భంగా జివిఎంసి గాంధీవిగ్రహం వద్ద విద్యుత్ అమరవీరులకు నివాళర్పిస్తూ కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యుత్ సంస్కరణలపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా విద్యుత్ అమరవీరుల చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళర్పించారు. అనంతరం ప్రజానాట్యమండలి కళాకారులు పాటలు పాడి వినిపించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాధం, సిపిఐ నగర కార్యదర్శి ఎం.పైడిరాజు, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి వై.కొండయ్య, సిపిఐ(ఎంఎల్) నాయకులు గణేష్‌పాండా మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ప్రభుత్వం 2000 సంవత్సరంలో ప్రపంచబ్యాంకు విధానాలనే అనుసరించడంతో ప్రజలపై విద్యుత్ భారాలు మోపాడని, దాంతో ఉమ్మడి రాష్ట్రంలో ప్రజలంతా తిరుగుబాటు చేశారన్నారు. విద్యుత్ ఛార్జీలు రద్దుచేయాలని వామపక్షపార్టీల పిలుపుమేరకు 2000 ఆగష్టు 28న చలో హైదరాబాద్ కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు పోలీస్‌లతో కాల్పులు జరిపించి, బాష్పవాయువును ప్రయోగిం చడంతో ముగ్గురు యువకిశోరాలైన బాలస్వామి, రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డిలను పొట్టనపెట్టుకున్నాడన్నారు. వందలాది మందికి బుల్లెట్ గాయాలైనా ఉద్యమం ఉధృతంగా సాగడంతో చంద్రబాబు దిగొచ్చి చార్జీలను తగ్గించాల్సి వచ్చిందని గుర్తుచేసారు. ఆ ఉద్యమం ఫలితంగా చంద్రబాబు 9ఏళ్ళుపాలనకు దూరమయ్యారని అన్నారు. నేడు జగన్మోహన్‌రెడ్డి విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారాలు వేయడమంటే చంద్రబాబు అడుగుజాడల్లో నడవడమేనన్నారు. మరోవైపు కేంద్ర బిజెపి ప్రభుత్వం విద్యుత్ డిస్కంలన్నీ ప్రైవేట్‌పరం చేసి ప్రజలపై భారాలు వేయాలని జూస్తోందన్నారు. ఇప్పటికే బిజెపి పాలిత రాష్ట్రాలలో అమలు చేసిందన్నారు. రాష్ట్రాలకు ఉన్న హక్కులను సైతం హరించే విధంగా విద్యుత్ సంస్కరణలు తీసుకురాబోతుందన్నారు. పాలకవర్గాలు 2000 సంవత్సరంలో జరిగిన పోరాటాన్ని గుర్తుచేసుకొని ముందుకు వెళ్ళాలని హెచ్చరించారు.

విద్యుత్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రంలో వామపక్షపార్టీలు ఏకమై ఉద్యమిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి డాక్టర్ బి.గంగారావు, నాయకులు ఎం.సుబ్బారావు, ఆర్‌పి రాజు, జి.నాయనబాబు, సిపిఐ నాయకులు జి.వామనమూర్తి, రెహ్మాన్, సిపిఐఎంఎల్ (న్యూడెమోక్రసీ) రాష్ట్ర నాయకులు ఎం.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తర రైల్వే

టెండరు ప్రకటన నెం.20/2020-2021 తేది: 28.08.2020

ఇ-ప్రొక్యూర్‌మెంటు పద్ధతి ద్వారా టెండర్ల ఆహ్వానం

ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్స్ మేనేజరు, ఉత్తర రైల్వే, న్యూఢిల్లీ-110001 వారు భారత రాష్ట్రపతి తరపున క్రింద పేర్కొన్న ఐటమ్‌లకై ఇ-ప్రొక్యూమర్‌మెంట్ ద్వారా ఇ-టెండర్లు కోరుచున్నారు.

క్ర. సంఖ్య	టెండరు నెం.	సంక్షిప్త వివరణ	పరిమాణం	గడువు తేది
01	19201205	ఎల్‌పి డిస్క్ వాల్వ్ అసెంబ్లీ పూర్తి 100 మిమీ	333 నెంలు	25.09.20
02	07201032	యాక్సిల్ బాక్సు గైడు కొరకు సేఫ్టీ స్ట్రాప్	27596 నెంలు	28.09.20
03	09202136	షాంక్ వేర్ ప్లేటుతో కపులర్ బాడీ	265 నెంలు	28.09.20
04	09202300	వెంట్‌తో కటాఫ్ యాంగిల్ కాక్	9853 నెంలు	30.09.20
05	19202276A	పిటిహెచ్ మెయింటెనెన్స్ షెడ్యూల్ కిట్	35 సెట్	30.09.20

గమనిక :- 1. విక్రేతలు వివరాలకై IREPS వెబ్ సైటు www.ireps.gov.in లో చూడగలరు
2. మాన్యువల్ ఆఫర్లు అంగీకరింపబడవు

1875/2020

వినియోగదారులకు బిరునవ్వుతో సేవలు

ఉత్తర రైల్వే

టెండరు ప్రకటన

ఇ-టెండరింగు ద్వారా టెండరు ఆహ్వానము (ఇ-ప్రొక్యూర్‌మెంటు వ్యవస్థ)

	ఎన్ఐటి నెం	సంఖ్య	19, 20, 21 & 22-2020-21-W-V
1	పని పేరు మరియు ప్రదేశం	1	ఎడిఇఎన్/డిఇఇ పరిధిలో ఎస్ఎస్ఇ/సి.వే/డిఇఇ సెక్షనులో 2020-21 సంవత్సరానికి గానూ వార్షిక ట్రాక్‌జోన్ ఇదే తరహా పని :- టి-28 ద్వారా ట్రాక్ రైజింగ్, డీప్ స్క్రీనింగు, ట్రాకు డిస్ట్రెస్సింగు, ట్రాకు నిర్వహణ యంత్రమునకు ప్రి & పోస్ట్ వర్క్, టిఆర్‌టి/సిక్యూఆర్/బ్యాలస్ట్, స్క్రీనింగు/రెగ్యులేటింగ్ యంత్రాలు&టిటిఆర్ సహా సిటిఆర్/టిఆర్‌ఆర్/టిఎఫ్‌ఆర్/టిటిఆర్.
		2	పి.వే జోన్. ఎడిఇఎన్/డిఇఇ పరిధిలో ఎస్ఎస్ఇ/సి.వే/జిజిఎన్ సెక్షను ఇతర పి.వే పనులుఇదే తరహా పని :- టి-28 ద్వారా ట్రాక్ రైజింగ్, డీప్ స్క్రీనింగు, ట్రాకు డిస్ట్రెస్సింగు, ట్రాకు నిర్వహణ యంత్రమునకు ప్రి & పోస్ట్ వర్క్, టిఆర్‌టి/సిక్యూఆర్/బ్యాలస్ట్, స్క్రీనింగు/రెగ్యులేటింగ్ యంత్రాలు&టిటిఆర్ సహా సిటిఆర్/టిఆర్‌ఆర్/టిఎఫ్‌ఆర్/టిటిఆర్.
		3	ఎడిఇఎన్/టికెడి సెక్షనులో అరిగిపోయిన టంగ్‌రైలు, సిఎమ్ఎస్ x-ఇంగ్ & పాయింట్లు మరియు 52కెజి/60కెజి x-ఇంగ్‌లు రీ కండిషనింగు.
		4	ప్రి టెంపింగ్ ట్రాక్ మెజర్‌మెంట్లు, ట్రాకు అలైన్‌మెంటు డిజైనింగు, డిజైన్ అలైన్‌మెంటు డాటాను ట్యాంపింగ్ యంత్రమునకు ట్రాన్స్‌ఫర్ చేయుట, పోస్ట్ ట్యాంపింగు యంత్రం పోస్ట్ ట్యాంపింగు ట్రాక్ మెజర్‌మెంట్లు, రిపోర్టులు జనరేట్ చేయుట మరియు హై ప్రెసిషన్ ట్రిబుల్ గెడ్ వోర్స్లు (స్టేషను మొత్తం ట్రాలీ&ప్రిజమ్ ట్రాలీ) & ట్రిబుల్ ఎస్ సిరీస్ టోటల్ స్టేషన్ ట్రిబుల్ టిఎస్‌సి3 కంట్రోలర్‌తో ఎన్‌డిఎల్‌ఎస్-పిడబ్ల్యూఎల్ సెక్షన్ హై స్పీడ్ మార్గం మధ్య 160 కెఎంపిహెచ్ హై స్పీడ్ రైళ్ళు నడుపుటకై సంబంధించి మోడ్ ట్రాకు ట్యాంపింగు రూకపల్పన
2	పని అంచనా విలువ	1.	రూ. 6999836.97
		2.	రూ. 5999866.38
		3.	రూ. 3998630.08
		4.	రూ. 4498529.28
3	ధరవాతు నగదు		ఇది నెట్ బ్యాంకింగ్ లేదా పేమెంట్ గేటేవే రూపంలో మాత్రమే చేయవలెను. గమనిక :- రైల్వే బోర్డు లెటర్ నెం 201025/సిఇ-I/సిటి/5/1 తేది 31-08-2016 ప్రకారం IREPS ఆహ్వానించిన టెండరుకు సంబంధించి ఇఎండి క్రింద ఎఫ్‌డిఆర్ అంగీకరించబడును.
		1.	రూ. 140000.00
		2.	రూ. 120000.00
		3.	రూ. 80000.00
		4.	రూ. 90000.00
4	పని పూర్తి కాలం	1.	12 నెలలు
		2.	12 నెలలు
		3.	12 నెలలు
		4.	12 నెలలు
5	టెండరు ధర		ఇది నెట్ బ్యాంకింగ్ లేదా పేమెంట్ గేటేవే రూపంలో మాత్రమే చేయవలెను. గమనిక :- రైల్వే బోర్డు లెటర్ నెం 2015/సిఇ-I/సిటి/5/1 తేది 31-08-2016 ప్రకారం IREPS ఆహ్వానించిన టెండరుకు సంబంధించి ఇఎండి క్రింద ఎఫ్‌డిఆర్ అంగీకరించబడును.
		1.	రూ. 5900.00
		2.	రూ. 5900.00
		3.	రూ. 3540.00
		4.	రూ. 3540.00
6	టెండరు సమర్పణ మరియు టెండరు తెరిచే తేది మరియు సమయం		18.09.2020న 15:00 గం.ల వరకు 18.09.2020న 15:00 గం.లకు టెండరు తెరవబడును.
7	వెబ్‌సైటు వివరాలు, ప్రకటన బోర్డు ఉంచే చోటు, టెండరు పూర్తి వివరాలు లభించు చోటు మరియు టెండరు ఫారం కొనుగోలు చేయాల్సిన కార్యాలయ చిరునామా తదితరములు.		పై టెండరు వివరాలు IREPS వెబ్‌సైటు అనగా www.ireps.gov.in లో లభించును

128-డబ్ల్యూ/280/ఇ-టెండరు ప్రకటన/2020-21/డబ్ల్యూ-వి తేది: 27.08.2020 1864/2020

వినియోగదారులకు బిరునవ్వుతో సేవలు

విజయభాను సంపాదకీయం

డిజిటల్ బోధన దిశగా..

అవరోధాలను అవకాశాలుగా మలుచుకున్నవారే విజేతలవుతారు. కరోనా వైరస్ మూలంగా విద్యారంగం స్తంభించిపోయిన పరిస్థితుల్లో డిజిటల్ బోధన ప్రారంభించాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం అభినందనీయం. ఉపాధ్యాయులకు శిక్షణనివ్వడంతో పాటు, అందుబాటులో ఉన్న మార్గాల ద్వారా విద్యార్థులకు డిజిటల్ బోధన సాగించాలనే నిర్ణయం సందర్భానుసారంగా ఉన్నది. విద్యార్థులకు డిజిటల్ బోధన సాగించడం ద్వారా రెండు రకాల ప్రయోజనాలను నెరవేర్చినట్టు అవుతుంది. ఒకటి - డిజిటల్ సాంకేతికతను సాధనంగా చేసుకొని విద్యాబోధనను సమర్థవంతంగా, నిరంతరాయంగా సాగించవచ్చు. రెండవది- విద్యను సాధనంగా చేసుకొని డిజిటల్ సాధికార సమాజాన్ని నిర్మించవచ్చు. ఇంతకాలం విద్యాగంధం అట్టడుగువర్గాలకు చేరకపోవడం వల్ల రెండురకాల ప్రపంచాలుగా సమాజం విడిపోయి ఉన్నది. ఇప్పుడు సంపూర్ణ అక్షరాస్యత సాధిస్తున్న వేళ, సమాజం మళ్ళీ డిజిటల్ విభజనకు గురి కాకూడదు. అందువల్ల ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్య అభిలషణీయమైనది.

సమాజంలోని భిన్న పార్శాలలో కృత్రిమ మేధ, బ్లాక్‌చైన్ వంటి అత్యాధునిక సాంకేతికతలు వేగంగా చొరబడుతున్నాయి. పరిపాలన, కొనుగోళ్లు, వ్యవసాయం, విద్య, వైద్యం, వినోదం వంటి ఏ రంగమూ ఈ మార్పునకు అతీతం కాదు. దశలవారీగా వస్తున్నదనుకున్న పరివర్తన- కరోనా వ్యాప్తి మూలంగా ప్రపంచవ్యాప్త మహా విప్లవంగా మారిపోయింది. తక్షణం అప్రమత్తమై తదనుగుణంగా విద్యార్థిలోకాన్ని సిద్ధం చేయకపోతే, మనం మళ్ళీ వెనుకబడిన సమాజంగానే మిగిలిపోతాం. విద్యారంగాన్ని సాధనంగా చేసుకోవడం ద్వారా సాంకేతిక ప్రతిభాసమన్విత సమాజాన్ని నిర్మించాలనే రాష్ట్ర ప్రభుత్వ వ్యూహం ఏ విధంగా చూసినా ప్రశంసనీయమైనది.

డిజిటల్ మార్గంలో విద్యాబోధన సాగించడానికి అవరోధాలు, పరిమితులు ఉండవా అనే ప్రశ్న తలెత్తవచ్చు. ఏ మార్పు తలపెట్టినా సమస్యలు ఉండటం సాధారణం. అందులో విప్లవాత్మక మార్పు చేపట్టడం కష్టంగానే ఉంటుంది. ప్రత్యేకించి ఉపాధ్యాయులు తమ శక్తియుక్తులను కూడదీసుకొని బోధన సాగించవలసి ఉంటుంది. అనతికాలంలోనే వారు కొత్తవిధానానికి తాము అలవాటు పడటమే కాకుండా, సాంకేతికతను అందిపుచ్చుకున్నప్పుడే విద్యార్థులను తదనుగుణంగా తీర్చి దిద్దగలరు. ఉపాధ్యాయులు కేవలం పాఠాలు చెప్పడానికే పరిమితం కారు. విద్యార్థులను అన్ని కోణాల్లో ప్రత్యక్షంగా గమనిస్తూ వారి సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతారు. అందువల్ల నియత విద్యకు డిజిటల్ బోధనా విధానం ప్రత్యామ్నాయం కాదు. ప్రస్తుతం ఆపత్కాల అవసరమైతే, దీర్ఘకాలంలో విద్యావిధానాన్ని పరిపుష్టం చేసే సాధనంగా మారుతుంది. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నట్టు- ఎప్పుడూ చైనా అది సాధించిందీ, అమెరికా ఇది సాధించిందీ.. అని చెప్పుకోవడమేనా? మనం మట్టి తింటే, వారు బంగారం తింటున్నారా! మనమే వారిని మించి ఎందుకు అభివృద్ధి చెందకూడదు?

పీవీకి భారతరత్న ఇవ్వాలి: కేసీఆర్

దీనిపై అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తాం

నెక్లెస్ రోడ్డుకు పీవీ జ్ఞాన్‌మార్గ్‌గా నామకరణం

శత జయంతి ఉత్సవాల నిర్వహణపై సీఎం సమీక్ష

హైదరాబాద్: దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న పురస్కారం ప్రకటించాలంటూ అసెంబ్లీలో తీర్మానం చేస్తామని తెలంగాణ సీఎం కేసీఆర్ తెలిపారు. వచ్చే నెలలో జరగనున్న సమావేశాల్లో తీర్మానం చేసి కేంద్రానికి పంపుతామని చెప్పారు. పీవీ శతజయంతి ఉత్సవాల నిర్వహణపై సంబంధిత కమిటీతో పాటు అధికారులతో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయిలో పీవీ మెమోరియల్ కేంద్రాన్ని నిర్మించనున్నట్లు కేసీఆర్ చెప్పారు. వివిధ రంగాల్లో పీవీ నరసింహారావు చేసిన కృషి ప్రస్ఫుటించేలా దాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. దీనికోసం అవసరమైన స్థలాన్ని ఎంపిక చేస్తామని తెలిపారు. మరోవైపు నెక్లెస్ రోడ్డుకు పీవీ జ్ఞాన్‌మార్గ్‌గా నామకరణం చేయాలని నిర్ణయించారు. అసెంబ్లీ సమావేశాల్లో పీవీ గురించి విస్తృత చర్చ చేపడతామని కేసీఆర్ చెప్పారు. పార్లమెంట్‌లో పీవీ చిత్రపటం ఏర్పాటు, హైదరాబాద్‌లో పీవీ నెలకొల్పిన కేంద్రీయ వర్సిటీకి ఆయన పేరే పెట్టాలని కేంద్రాన్ని కోరతామని..దీనిపైనా అసెంబ్లీలో తీర్మానం చేసి పంపుతామన్నారు. అసెంబ్లీలో పీవీ తైలవర్ణ చిత్రం, చిత్తరువు పెట్టాలని కేసీఆర్ నిర్ణయించారు. పీవీ జన్మించిన లక్నేపల్లి, పెరిగిన వంగర గ్రామాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలని అధికారులను ఆయన ఆదేశించారు. దీనిపై త్వరలోనే ఆ రెండు గ్రామాల్లో పర్యటించి అవసరమైన ప్రణాళిక రూపొందించాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను ఆదేశించారు.

విమానాల్లో ఇక భోజనం ఇవ్వొచ్చు

మాస్క్ ధరించనంటే నో ఫ్లై జాబితాలోకి..

దిల్లీ: కరోనా మహమ్మారి కారణంగా కట్టుదిట్టమైన నిబంధనలతో విమానాల రాకపోకలకు తిరిగి అనుమతించిన కేంద్రం.. తాజాగా వాటిలో భోజన సౌకర్యం కల్పించడానికి అంగీకరించింది. అలాగే ముఖానికి మాస్క్ ధరించడానికి నిరాకరించేవారి విషయంలో కఠిన నిర్ణయం తీసుకుంది. వారిని విమానయాన సంస్థలు నో ఫ్లై జాబితాలో చేర్చవచ్చంటూ గురువారం అధికారిక ఉత్తర్వుల్లో పేర్కొంది. మే 25న విమాన సేవలు పునఃప్రారంభమైన తరుణంలో దేశీయ విమానాల్లో భోజన సదుపాయాలకు అనుమతివ్వలేదు. అంతర్జాతీయ విమానాల్లో మాత్రం ముందుగానే ప్యాక్ చేసిన కోల్డ్ మీల్, స్నాక్స్ ఇవ్వడానికి ఆమోదం తెలిపింది. కాగా, తాజాగా జారీ చేసిన ఉత్తర్వుల్లో ఈ నిబంధనలకు సడలింపులు ఇచ్చింది.

విమానయాన మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆదేశాల ప్రకారం..

- ప్రయాణ సమయం ఆధారంగా దేశీయ విమానాల్లో ముందుగా ప్యాక్ చేసిన స్నాక్స్, పానీయాలు, భోజనం అందించొచ్చు.

నిబంధనల ప్రకారం అంతర్జాతీయ విమానాల్లో వేడి భోజనం, పరిమితంగా పానీయాలు ఏర్పాటు చేయొచ్చు.

ఆ సమయంలో వాడే ట్రేలు, ప్లేట్లు, స్పూన్లు వంటి వాటిని ఒకసారి మాత్రమే వినియోగించాలి.

ముఖానికి మాస్క్ ధరించడానికి నిరాకరించిన వ్యక్తులను సంస్థలు నో ఫ్లై జాబితాలో చేర్చడానికి అనుమతి.

అంతర్గతంగా చర్చించుకున్న తరవాత విమానంలో అనుచితంగా ప్రవర్తించిన వ్యక్తిని 'నోఫ్లై జాబితా'లో చేర్చవచ్చు. ఇతర సంస్థలు సదరు ప్రయాణికుడి విషయంలో అదే నిర్ణయం తీసుకోవచ్చు.

కరోనా కారణంగా విధించిన ఆంక్షలను రెండు నెలల తరవాత సడలించడంతో మే 25 నుంచి దేశీయ విమానాలు తిరిగి రాకపోకలు సాగిస్తున్నాయి. కొవిడ్ ముందుతో పోల్చుకుంటే కేవలం 45 శాతం విమానాలు మాత్రమే కార్యకలాపాలు సాగిస్తున్నాయి.

ఆ రాతలు నన్నెంతో బాధించాయి

: యాంకర్ ప్రదీప్

హైదరాబాద్: సామాజిక మాధ్యమాలు, కొన్ని యూట్యూబ్ ఛానళ్లలో గత రెండు మూడు రోజులుగా తనపై వస్తున్న ఆరోపణలపై యాంకర్ ప్రదీప్ మాచిరాజు స్పందించారు. ఆ రాతలు తననెంతగానో బాధించాయన్నారు.

నిజానిజాలు తెలుసుకోకుండా తన ఫొటోలు పెట్టి వార్తలు రాయడం దారుణమన్నారు. ఇలాంటి సున్నితమైన అంశాల్లో అసలు తనపేరు ఎందుకు ఉందో అవతలి వ్యక్తులు ఏ ఉద్దేశంతో తనపేరు చెప్పారో ఎవరు చెప్పించారో.. ఇలా ఏదీ ఆలోచించకుండా వేధించడం సరికాదని పేర్కొంటూ 'ద ట్రూత్' అనే పేరుతో ఓ వీడియోను పోస్ట్ చేశారు. ఒక వ్యక్తికి న్యాయం జరగడం కోసం నిజానిజాలు తెలుసుకోకుండానే ఇంకో వ్యక్తి జీవితాన్ని నాశనం చేస్తారా ఇలాంటివి రాస్తే నిజం తెలిసేలోపు తనకు గానీ, తన కుటుంబానికి గానీ ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు అని ప్రశ్నించారు. తనపై వస్తున్న ఈ ఆరోపణల్లో ఏమాత్రం వాస్తవంలేదని ప్రదీప్ అన్నారు. ఈ వ్యవహారంలో ఇలాంటి వార్తలను వ్యాప్తి చేస్తున్న వారిపై న్యాయపరమైన చర్యలకు వెళ్తానన్నారు. ప్రజలకు వినోదం పంచడం తప్ప తనకేమీ తెలియదన్నారు. తనకు తోచినంత వరకు కుదిరితే సాయం చేశానే తప్ప.. ఎవరికీ అన్యాయం చేయలేదని తెలిపారు.

కోవిడ్ పరీక్షలు వేగవంతం కావాలి : జిల్లా కలెక్టర్

శ్రీకాకుళం : కోవిడ్ నమూనాల పరీక్షా ఫలితాలు మరింత వేగవంతం కావాలని జిల్లా కలెక్టర్ జె నివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ వైద్య కళాశాల (రిమ్స్)లో పాతాలజి, రేడియాలజీ తదితర విభాగాల లాబ్ ఇన్ ఛార్జిలతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. నమూనాలు సేకరించిన అనంతరం అతి త్వరగా ఫలితాలు వెల్లడించడం ద్వారా వ్యాధి లక్షణాలు లేని పాజిటివ్ కేసులు బయట తిరగకుండా నిరోధించగలమన్నారు. తద్వారా వ్యాప్తికి అవకాశం ఉండదని పేర్కొన్నారు. ఐసియులో ఉన్న పేషెంట్లకు అవసరమగు పరీక్షలలో ఎటువంటి జాప్యం జరగరాదని ఆయన స్పష్టం చేసారు. పరీక్షా ఫలితాలకు అనుగుణంగా మంచి వైద్య చికిత్సను అందించవచ్చని అన్నారు. అతి తీవ్రతగల కేసులకు ప్లాస్మా చికిత్స అందించుటకు ప్రాధాన్యతను ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. వైద్యులు, వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని, అయితే దానికి పూర్తి సార్థకత చేకూరుటకు ప్రయత్నించాలని ఆయన అన్నారు. ఆసుపత్రిలో చేరిన ఏ ఒక్క వ్యక్తి మృతి చెందకుండా అవసరమగు అన్ని ప్రయత్నాలు చేయాలని కోరారు. ఆసుపత్రిలో చేరిన వ్యక్తిని కేవలం చికిత్స కోణంలో చూడకుండా ఆ వ్యక్తి కుటుంబాన్ని, కుటుంబానికి అతని అవసరం తదితర కోణాలలో ఆలోచించి చికిత్స అందించాలని విజ్ఞప్తి చేసారు.

సమయం

'జీవన ప్రయాణం'

కలసి మెలసి మెలుగుదాం
చేయి చేయి కలుపుదాం
కలుపుగోరు జీవితాలు గడుపుదాం.
అన్ని వున్న భారతావనిలో...
పుణ్యమైన పుడమిన పుట్టినాం;
శ్రమ జీవన సాధనలో...
కలిమి గలిగి యెదుగుదాం.
కరువు పెరిగి బుఱ్ఱన
బరువు బుట్ట యెలాన?
ధరలు అదుపు చేయాలోయ్
పాలన అని పించాలోయ్
మాటలతో కోటలు కావు
గాంధీబాబు చెప్పిందినవోయ్;
పల్లె, పేట పాటులతో...
నిండివున్న నవ్వులతో...
నిక్కచ్చి స్వరాజ్య మోనోయ్

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు

పంచాంగం

మాసం : భాద్రపద ; తిథి : ఏకాదశి ఉ.9.45; పూ.షా. ప.3.21; రా.వ.11.24ల 1.01.	శనివారం 29-08-2020

మేషం : ప్రియతములతో విరామ కాలక్షేపాలతో పాల్గొంటారు. కపటం లేని మీ ఆలోచనలు, సలహాలు మీకు అభిమానుల్ని సంపాదించి పెడుతుంది. ఇంటా బయటా సమస్యలు తలెత్తినా తెలివితో పరిష్కరిస్తారు. రవాణా వ్యవహారాల్లో ఆచితూచి వ్యవహరించండి. **వృషభం** : విదేశీ యత్నాలలో కొన్ని అవాంతరాలు ఎదురైనా విజయం సాధిస్తారు. వ్యాపారాభివృద్ధికి కొత్త కొత్త ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు. విలాస వస్తువులు అమర్చుకోవాలనే స్త్రీల కోరికలు నెరవేరుతాయి. రుణ విముక్తులు కావాలనే మీ ఆలోచన ఫలిస్తుంది. సోదరీ, సోదరులతో కలహాలు తలెత్తుతాయి. **మిథునం** :రవాణా రంగాల వారికి ప్రయాణీకులతో ఇబ్బందులను ఎదుర్కొంటారు. డాక్టర్లు అరుదైన శస్త్రచికిత్సలను సమర్థంగా పూర్తి చేస్తారు. కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడుపుతారు. పెద్దల ఆరోగ్యములో మెళకువ అవసరం. ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది. బంధుమిత్రులను కలుసు కుంటారు. **కర్కాటకం** : రాజకీయ నాయకులకు మంచి పేరు, ఖ్యాతి లభి స్తుంది. రవాణా వ్యవహారాల్లో ఆచితూచి వ్యవహరించండి. స్త్రీలకు తలపెట్టిన పనిలో ఆటంకాలను ఎదుర్కొంటారు. అనవసరపు సంభాషణ వల్ల సహోద్యోగులతో ఆకస్మిక భేదాభిప్రాయాలు తలెత్తే అస్కారం ఉంది. ప్రముఖుల కలయికతో పనులు పూర్తవుతాయి. **సింహం** : ఇతరులను ధనసహాయం అడగటానికి అభిజాత్యం అడ్డువస్తుంది. వృత్తుల వారికి శ్రమకు తగిన ప్రతిఫలం దక్కుతుంది. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతారు. ఉద్యోగస్తులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. పుణ్యక్షేత్రాలను సందర్శిస్తారు. షాపు గుమాస్తాలు, అకౌంట్లకు ఒత్తిడి, పనిభారం అధికం. **కన్య** : బ్యాంకు పనులు మందకొడిగా సాగుతాయి. దైవ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. కుటుంబీకుల కోసం నూతన పథకాలు రూపొందిస్తారు. పోస్టల్, టెలిగ్రాఫ్, కొరియల్ రంగాలవారికి శ్రమాధిక్యత. జూదాల్లో ధననష్టం, చికాకులు ఎదుర్కొంటారు. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణం ఆలోచన విరమించుకోవడం మంచిది. **తుల** : చిన్ననాటి వ్యక్తుల కలయిక సంతోషం కలిగిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల పనివారికి ఒత్తిడి, చికాకులు వంటివి అధికమవుతాయి. గతంలో నిలిపి వేసిన వ్యాపారాలు, పనులు పునః ప్రారం భించేందుకు చేయు యత్నాలు కలిసివస్తాయి. కోర్టు వ్యవహారాలు అను కూలిస్తాయి. ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది. **వృశ్చికం** :ఆదాయానికి మించి ఖర్చులుంటాయి. బ్యాంకుల్లో మీ పనుల్లో స్వల్ప ఆటం కాలు ఎదుర్కోవలసి ఉంటుంది. కుటుంహంలో చికాకులు తొలగిపోయి మాన సిక ప్రశాంతత నెలకొంటుంది. బంధువుల రాకతో గృహంలో సందడి కాన వస్తుంది. రాజకీయ నాయకులకు ఊహించని మార్పులు చోటుచేసు కుంటాయి. **ధనుస్సు** : ఆర్థిక వ్యవహారాలు సంతృప్తికరంగా సాగుతాయి. లౌక్యంగా పనులు చక్కబెట్టుకోవాలి. ఆస్తి, స్థల వివాదాలు కొలిక్కివస్తాయి. పాత మిత్రుల కలయికతో మీలో కొత్త ఉత్సాహం చోటుచేసుకుంటుంది. విద్యార్థులకు తోటివారి కారణంగా చికాకులు తప్పవు. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల్లో పోటీతత్వము పెరుగుతుంది. **మకరం** : ఆదాయ వ్యయాలకు ఏమాత్రం పొంతన ఉండదు. మీ మాటే నెగ్గాలనే పట్టుదల మంచిది కాదు. స్త్రీలకు ఆరోగ్యంలో చిన్న చిన్న చికాకులు తలతెత్తగలవు. జాగ్రత్తలు అవసరం. బ్యాంకు వ్యవహారాల్లో ఇబ్బందులు తలెత్తుతాయి. ప్రైవేట్ సంస్థల్లోని వారు తోటి వారితో స్నేహ భావంతో సంచరిస్తారు. **కుంభం** :మీ శ్రీమతి వైఖరిలో మార్పు సంతోషం కలిగిస్తుంది. ఆత్మీయుల రాకతో గృహం కళకళ లాడు తుంది. ప్రయాణాల్లో ఊహించని చికాకులను ఎదురవుతాయి. నిరుద్యోగు లకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం. కొబ్బరి పండ్ల పూల వ్యాపారులకు కలిసి రాగలదు. **మీనం** :కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తు తం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. మీ శ్రీమతి సలహా పాటించడం చిన్నతనంగా భావించకండి. రావలసినధనం అనుకోకుండా చేతి కందుతుంది. విద్యార్థులు అనవసర భయాందోళనలు విడనాడి శ్రమించినట్లైతే జయం పొందగలరు.

ఎన్ ఏ డీ జంక్షన్ అడ్డాగా అక్రమ వ్యాపారాలు

- లాడ్జి ల్లో వ్యభిచారాలు ,గంజాయి గుట్కా వ్యాపారాలు ..
- విష్ణు ప్రియ పంక్షన్ హాల్లో వ్యభిచారం చేస్తుండగా అడ్డంగా దొరికిన నిర్వాహకులు ...
- పరారీలో ఫంక్షన్ హాల్ యజమాని ..

కంచరపాలెం : మనిషి జీవితంలో స్మార్ట్ ఫోన్ భాగమైంది. ఉదయం లేచింది మొదలు రాత్రి నిద్రపోయే వరకు ఫోన్ లేనిదే క్షణం కూడా గడవలేని పరిస్థితికి వచ్చేశాడు. ఇదే అదనుగా అక్రమ వ్యాపారాలు చేసే నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. విస్తృతమవుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని మోసాలకు పాల్పడుతున్నారు. ఉద్యోగాలు, ఆన్‌లైన్ షాపింగ్, వివాహ సంబంధాలు పేరిట, సోషల్ మీడియాలో పరిచయాలు పెంచుకుని మోసాలు, మహిళల గౌరవానికి భంగం కలిగేలా పోస్టింగ్‌లు, మొబైల్ బ్యాంకింగ్, డెబిట్, క్రెడిట్ కార్డు పాస్‌వర్డ్‌లను హ్యాక్ చేయడం, ఓఎల్ఎక్స్ పేరిట మోసాలు, వీడియో గేమ్‌ల పేరిట వ్యక్తిగత సమాచారాన్ని హ్యాక్ చేయడం, ఆన్‌లైన్ లావాదేవీలు, లక్కీ డ్రాలు,గంజాయ వ్యాపారము అక్రమ మద్యం వ్యాపారాలు యువతులను లాడ్జీలను కేంద్రంగా చేసుకుని యథేచ్ఛగా వ్యభిచారాలు చేస్తుండడం గమనార్హం .విశాఖ నగరంలో రోజురోజుకూ నేరాలు పెరుగుతున్నాయి. బెంగళూరు, ఢిల్లీ, కోల్‌కతా కేంద్రాలుగా విశాఖ నగరవాసులపై సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి.. సోషల్ మీడియా, ఆన్‌లైన్‌లో సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. గతంలో హనీట్రాప్ పేరుతో బెంగళూరు కేంద్రంగా కొందరు సైబర్ నేరగాళ్లు పలు వెబ్‌సైట్లు, యాప్‌లలో అందమైన యువతుల ఫొటోలు పెట్టి ఆకర్షించారు. అమ్మాయిలతో ఫోన్ ట్రాప్ చేయించి ముగ్గులోకి దించి నగదు దోపిడీకి పాల్పడ్డారు. ఈ ముఠాను సైబర్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. నగరంలోని ఓ ప్రాంతంలో ఏటీఎంలో చోరీ జరిగిందని ఓ బ్యాంక్ మేనేజర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన క్రైం పోలీసులు.. ఢిల్లీ కేంద్రంగా ఏటీఎంలలో కొత్త తరహాలో దోపిడీలకు పాల్పడుతున్న ఇద్దరిని రెండు రోజుల కిందట అరెస్ట్ చేశారు. ఆన్‌లైన్ పెళ్లి సంబంధాల వెబ్‌సైట్‌ల్లో పలువురు మోసగాళ్లు నకిలీ ప్రొఫైల్, ఫొటోలు, వివరాలతో ఎన్నారై సంబంధాల పేరిట చేస్తున్న మోసాలు చాలానే వెలుగులోకి వచ్చాయి. పెళ్లి సంబంధాల ముసుగులో పరిచయం చేసుకుని చాటింగ్ చేస్తూ..బ్లాక్‌మెయిల్‌కు పాల్పడి పెద్ద మొత్తంలో డబ్బులు గుంజుతున్న సంఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయి. సోషల్‌మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టడం, మార్ఫింగ్ చేయడం తదితర ఘటనలపై తరచూ ఫిర్యాదులు వస్తున్నాయి. లింక్‌లు పంపించి గుర్తింపు దొంగతనం, ఆన్‌లైన్‌లో ఉద్యోగాలంటూ మనీ ట్రాన్స్‌ఫర్ మోసాలు, బ్యాంక్‌ల పేరిట నకిలీ వెబ్‌సైట్లతో మోసాలు ఇలా అడుగడుగునా సైబర్ నేరగాళ్లు మనల్ని ఉచ్చులోకి దింపి.. మోసాలకు పాల్పడుతున్న ఘటనలు రోజూ వెలుగులోకి వస్తున్నాయి.

ఎన్నో మోసాలకు నేరగాళ్లు తెగబడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు పోలీసులు చేపడుతున్న అక్రమ వ్యాపారాలకు కేంద్రంగా ఎన్ఎడి జంక్షన్ నిలయంగా నిలిచింది .

వ్యబిచారం గృహంపై ఎయిర్ పోర్ట్ పోలీసు ల దాడులు..

ఎయిర్ పోర్ట్ జోన్ ఎస్ .ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి .

బుచ్చిరాజు పాలెం వద్ద విష్ణు ప్రియా పంక్షన్ హాల్ లో వ్యబిచారం జరుగుతుందన్న సమాచారంతో దాడులు నిర్వహించమని ముగ్గురు మహిళలు , ఇద్దరు విటులతో పాటుగా పంక్షన్ హాల్ నిర్వాహకుడిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 6 సెల్ ఫోన్ లతో పాటుగా 8 వేల 180 రూపాయల నగదు ను స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసామని తెలిపారు .అయితే ఈ మేరకు లాడ్జీ యజమాని వలిరెడ్డి శ్రీనివాసరావు పరారీలో ఉన్నట్టు సమాచారం . దాడుల్లో ఎస్ ఐ విజయకుమార్ సిబ్బంది పాల్గొన్నారు .

గతంలోనూ విష్ణుప్రియ ఫంక్షన్ హాల్ నిర్వాహకుడిపై కేసు నమోదు ..

బుచ్చిరాజుపాలెం విష్ణుప్రియ ఫంక్షన్ హాల్ నిర్వాహకుడు వలి రెడ్డి శ్రీనివాసరావుపై గతంలోనే కూడా లాడ్జీల్లో యువతులతో వ్యభిచారం చేయిస్తున్నాడని, యువతి యువకులకు ఇతర ప్రాంతాలనుంచి వచ్చిన వారికి గదులు అద్దెకి ఇస్తున్నాడని అభియోగంతో ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు నమోదైంది .

రాజకీయ నాయకుల అండదండలతోనే అక్రమ వ్యాపారాలు ..

బిజెపి 90 వార్డు అధ్యక్షుడైన వలి రెడ్డి శీనివాసరావు కు బీజేపీ పార్టీ నుండి జాతీయ స్థాయి పార్టీ నాయకుల నుండి రాష్ట్ర స్థాయి వరకు అండదండలు ఉన్నాయనే కారణంతోనే ఈ తరహా దందాలు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు .ఇప్పటికైనా సబ్బందిత అధికారులు ప్రశాంతమైన విశాఖను ఈ తరహా వ్యాపారాలకు నిలయంగా కేంద్రంగా కాకుండా చూడాలని స్థానికులు ఆరోపిస్తున్నారు .

ఘనంగా వైసీపీ సిఇసి సభ్యులు పైలా జన్మదిన వేడుకలు

- బండారు రామారావు ఆధ్వర్యంలో పలు స్వచ్ఛంద కార్యక్రమాలు
- పారిశుధ్య కార్మికులకు, ఎఎన్ఎమ్‌లకు, ఆశా వర్కర్లుకు నిత్యావసర సరుకులు పంపిణీ

పరవాడ : అసెంబ్లీ టైగర్ ,ప్రతిపేదవాడి గుండెల్లో చెరగని ముద్రవేసుకున్న మాజీ ఎమ్మెల్యే పైల అప్పలనాయుడు(నాయుడుబాబు) కుమారుడు వైకాపా సీఈసి సభ్యులు పైలా శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు శుక్రవారము అంగరంగ వైభవంగా జరిగాయి. పరవాడ బీసీ కాలనీ వైసీపీ నాయకులు బండారు రామారావు యువసేన మరియు బొంకులు దిబ్బ యూత్ సభ్యులు ఆధ్వర్యంలో పైలా జన్మదిన వేడుకులు స్థానిక వైసీపీ పార్టీ కార్యాలయంలో అంగరంగ వైభవంగా జరిగాయి.

ప్రతి ఒక్కరూ కోవిడ్ నిబంధనలు పాటిస్తూ తన అభిమాన నాయకుడిని పూలమాలతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అభిమానుల కోలాహలం మధ్య పైలా శ్రీనివాసరావు తన పుట్టినరోజు కేక్ ను కట్ చేశారు. పైలా కుటుంబానికి అత్యంత ఆప్తుడు, సన్నిహితుడు అయిన బండారు రామారావు తన అభిమాన నాయకుని పుట్టినరోజుని పురస్కరించుకొని తన సొంతనిధులతో పరవాడ గ్రామంలో కోవిడ్ నియంత్రణ చర్యలలో భాగంగా విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు సుమారు 15 మందికి, అలాగే ఏఎన్ఎమ్,మఆశ వర్కర్స్ సుమారు 10 మందికి ఒక్కొక్కరికి 5 కేజీల బియ్యాన్ని, కూరగాయలను పంపిణీ చేయడం జరిగింది. అలాగే పరవాడ గ్రామంలో ఇటీవలే విధ్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన అండిబోయిన చెల్లారావు చెందిన సైకిల్ షాపు పూర్తిగా కాలిపోయింది. దీంతో జీవనాధారం కోల్పోయిన చెల్లారావుకు బండారు రామారావు 5000 రూపాయలు, బీసీ కాలనీ యూత్ సభ్యులు 5000 రూపాయలు ఆర్థికసాయం, అలాగే కిరాణా మర్చంట్ బవిరిశెట్టి బంగారు బాబు 25 కేజీల రైస్ బ్యాగ్, కూరగాయలు ఈ సందర్భంగా చెల్లారావు కుటుంబానికి అందజేసి తమ ఆరాధ్య నాయకుని పట్ల తమకున్న అమితమైన అభి మానాన్ని చాటుకున్నారు. అలాగే బీసీ కాలనీ లో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అహర్నిసలు శ్రమి స్తున్న బండారు రామారావు రాజకీయ ప్రతిభను చూసి ఇప్పటివరకు టీడీపీ లో కొనసాగిన వియ్యపు బుజ్జి &బ్రదర్స్ వైకాపాలో చేరడానికి ముందుకు వచ్చారు. వారిని ఈ సంద ర్భంగా పైలా శ్రీనివాసరావు స్థానిక వైకాపా పార్టీ కార్యాలయంలో పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. కార్యక్రమంలో బండారు రామారావు యువసేన సభ్యులు, పైల టివి అప్పారావు, బొంకులు దిబ్బ యూత్ సభ్యులు, పైలా అభిమానులు, స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

కోవిడ్-19 బాధితులకు ఉచిత హెల్త్ డైట్ కిట్లు పంపిణీ

దేవరాపల్లి : మండలంలోని కరోనా పాజిటివ్ వచ్చిన బాధితులకు, హోమ్ క్వారంటైన్ లో ఉంటూ చికిత్స తీసుకుంటున్న వారికి మివాన్ సొసైటీ అనే స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఉచిత హెల్త్ డైట్ కిట్లను ప్రభుత్వ విప్, మాడుగుల ఎమ్మెల్యే బూడి ముత్యాల నాయుడు చేతుల మీదగా శుక్రవారం స్థానిక వారాడ నారాయణ మూర్తి జలాశయం అతిథిగృహం వద్ద కరోనా పేషెంట్లకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కరోనా రోగులు కరోనా వైరస్ ని జయించడానికి పౌష్టికాహారం తప్పక తీసుకోవాలని, వైద్యులు తెలిపిన నియమ నిబంధనలను పాటించడం వలన వైరస్ ని తరిమి కొట్టవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు అవుగడ్డ పణీంద్ర నాయుడు, గుడివాడ అభినయ్ వీర్జ్, బదిరెడ్డి గిరిధర్, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు కర్రి సత్యం, ఆవుగడ్డ కృష్ణస్వామి నాయుడు, కె.వి.రమణ, వేచలపు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

దివీస్ యాజమాన్యం ఎల్ఈడీ లైట్‌లు పంపిణీ

భీమునిపట్నం : బీమిలి మండలం చిప్పాడ గ్రామంలో ఉన్న దివీస్ యాజమాన్యం గుడివాడ పంచాయతీ కి లక్షా ముప్పయి ఐదు వేలు విలువ గల యాభై ఎల్ఈడీ లైట్ లు పంచాయతీ రాజ్ ఎఈ అండ్ స్పెషల్ ఆఫీసర్ కు ఎ.చంద్రు నాయుడు కి దివీస్ కంపెనీ జనరల్ మేనేజర్ వై ఎస్ కోటేశ్వర రావు, అంద జేశారు. ఈ కార్యక్రమం లో దివీస్ సీ ఎస్ ఆర్ ఆఫీసర్ శ్రీనాగరాజ్, సిబ్బంది నరసింహ, బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి రమణమ్మ, మాజీ సర్పంచ్ చంద్ర శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అమరవీరులు త్యాగం మరువలేనిది

- సీపీఎం ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి కార్యక్రమం

దేవరాపల్లి : విద్యుత్ అమర వీరులు త్యాగం మరువలేనిదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న, మండల కార్యదర్శి సిహెచ్.రాజు అన్నారు. మండల కేంద్రం దేవరా పల్లి సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం విద్యుత్ అమర వీరులు వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

అనంతరం సిపిఎం నాయకులు మాట్లాడుతూ 2000 లో నాటి తేలుగుదేశం ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలు వ్యతిరేకంగా రాష్ట్ర లో వామపక్ష ప్రజాతంత్ర శక్తులు పెద్ద ఎత్తున చలో బాషిరాబాద్ కార్యక్రమంలో విష్టువర్ధన్, రామకృష్ణ, బాల స్వామి తుపాకీ కాల్పులకు అమరులయ్యారన్నారు. ఈ పోరాటం తెలుగు రాష్ట్రాల చరిత్రలో మరువలేనిదని అన్నారు. అనాటి నుంచి 15 సంవత్సరాలు తరువాత ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన విద్యుత్ఛార్జీల పెంచడానికి వెనుకబడిందన్నారు. ప్రస్తుతం జగన్మోహనరెడ్డి ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలులో మార్పులు తీసుకువచ్చి పెద్ద ఎత్తున విద్యుత్ చార్జీలు పెంచడం కోసం ప్రయత్నం చేస్తోందని తెలిపారు. వారి పోరాటం స్ఫూర్తితో భవిష్యత్తులో ప్రజాఉద్యమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీమ్మ అర్జున్, అప్పారావు, తాతబాబు, జె.కృష్ణ రావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వినాయక చవితి సందర్భంగా శ్రీ లక్ష్మీ గణపతి వర్తక సంఘం వారి ఆధ్వర్యంలో...

ఘనంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం

విశాఖపట్నం : పూర్ణా మార్కెట్ శ్రీ లక్ష్మీ గణపతి వర్తక సంఘం వారి ఆధ్వర్యంలో ఏడో రోజు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.

స్వామివారి అన్నప్రసాదాన్ని భక్తులు భక్తితో స్వీకరించారు.

ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశాఖ నగర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎక్స్ యూత్ ప్రెసిడెంట్, వి.ఎం.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కరరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అలాగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రీ లక్ష్మీ గణపతివ ర్తక సంఘ సభ్యులు పాల్గొన్నారు. కోవిడ్-19 నిబంధనలు పాటిస్తూ.. మాస్కులు ధరించి, భౌతిక దూరం పాటిస్తూ.. ఈ సేవా కార్యక్రమం నిర్వహించారు.

సెప్టెంబర్ 1న జరిగే 'సత్యాగ్రహం' కార్యక్రమం విజయవంతం చేయాలి

యుటిఎఫ్ అచ్యుతాపురం మండల శాఖ

అచ్యుతాపురం : సెప్టెంబర్ 1 న జరిగే 'సత్యాగ్రహం' కార్యక్రమంలో ఉపాధ్యాయులంతా పాల్గొని విజయవంతం చేయా లని యుటిఎఫ్ అచ్యుతాపురం మండల శాఖ కోరింది. శుక్రవారం స్థానిక కెజిబివి పాఠశాలలో ఉపాధ్యాయుల సమక్షంలో యుటిఎఫ్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి సబ్బారపు నూకరాజు, జిల్లా ఉపాధ్యక్షురాలు వి శ్రీ లక్ష్మి సత్యగ్రహం కార్యక్రమం పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల రోజులలో సిపిఎస్ ను రద్దు చేస్తానని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

సిపిఎస్ పై రాష్ట్ర మంత్రులు, అధికారులతో కమిటి వేసిందే తప్ప ఇప్పటికి పరిష్కారం కాలేదన్నారు. రాష్ట్రంలో సిపిఎస్ అమలు చేసిన చీకటి దినం సెప్టెంబర్ 1 న రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులంతా మండల కేంద్రాలు, సంఘ కార్యాలయాలు, కుటుంబాలతో ఇంటి వద్దే సత్యా గ్రహాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి శివానందం, జి ఎస్ ప్రకాష్, వి ఎస్తేరు రాణి, పి రేఖ, భారతి, కె కృష్ణ కుమారి, ఎన్ నిర్మల, పి విజయకుమారి, ఎన్.కుమారి, కె. సాయి శృతి, మేరీ రత్నకుమారి, కె.వి.రమణమ్మ, బి.అప్పయ్యమ్మ తదితర ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీ కనక మహాలక్ష్మీ అమ్మవారి ఆలయంలో పవిత్రోత్సవములు

విశాఖపట్నం : సంవత్సరంలో దేవస్థానమునందు జరిగే పూజాధికాలు అనగా అర్చనలు, హోమములు,నివేదనలు భక్తుల ద్వారా గాని తెలియక జరిగిన ఏమైన దోషములను జరిగినచో అట్టి దోషములను నివారించుటకు గాను పవిత్రోత్సవములు సంవత్సరమునకు ఒక మారు నిర్వహించుట జరుగుచున్నది. ఇందులో భాగంగా శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో మొదటి రోజైన శుక్రవారం సాయంత్రం 6.30 గం..లకు పార్థనా సూక్తం, విశ్వక్సే నారాధనము, పుణ్యా హవచనము, అజస్రదీపారాధనము, రక్షా బంధనము, మృత్యంగ్రహణము, అంకురార్పణ, వాస్తుపూజ, అగ్నిప్రతిష్టాపన, వాస్తుహోమము, నీరాజనం, మంత్రపుష్పం నిర్వహించుట జరిగినది. ఈ కార యక్రమములో ఉపకలక్టర్ మరియు కార్యనిర్వాహణాధికారిణి యస్.జె.మాధవి మరియు ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి వి.బి.వి. రమణమూర్తి, పర్యవేక్షకులు, ఎన్.వి.వి.ఎస్.ఎస్.ఏ.ఎన్. రాజు, ఏ.త్రిమూర్తులు పాల్గొన్నారు.

వైసీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు

దేవరాపల్లి : మండలంలోని పెదనందిపల్లి గ్రామ టిడిపి సీనియర్ నాయకుడు ఆదాట్ల రాము ఆధ్వర్యంలో టీడీపీ కార్యకర్తలు ప్రభుత్వ విప్, మాడుగుల శాసనసభ్యులు బూడిముత్యాల నాయుడు సమక్షంలో శుక్రవారం వైసీపీలో చేరారు. ముఖ్యమంత్రి వై ఎస్. జగన్మోహనరెడ్డి హయాంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షణ అయి వైసీపీలో చేరినట్లు అదాట్ల రాము తెలిపారు. వీరిని ఎమ్మెల్యే బూడి స్వగ్రామం తారువలో సాదరంగా ఆహ్వానించి, పార్టీ కండువా వేశారు.

చురుగ్గా సాగుతున్న తారురోడ్డు నిర్మాణ పనులు

దేవరాపల్లి : మండలంలోని ఎం. అలమండ - ఏ. భీమవరం గ్రామానికి తారురోడ్డు నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యులు బూడీ ముత్యాలు నాయుడు చొరవతో ఈ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. 3.6 కిలోమీటర్లు మేర పొడవు ఉన్న ఈ రోడ్డు నిర్మాణానికి నాబార్డ్ నిధులు రూ. 1 కోట్ల 10 లక్షలు మంజూరయ్యాయి. పంచాయతీ రాజ్ ప్రాజెక్టు పరిధిలో జరుగుతున్న ఈ పనులను డీఈ బి. వెంకటరావు, జె ఈ టి. ఈశ్వరరావు శుక్రవారం పర్యవేక్షణ చేశారు. గత కొన్నేళ్లుగా ఉన్న రహదారి సమస్యను తీర్చి మా గ్రామ కల నెరవేర్చిన ఎమ్మెల్యే బూడికి ఏ. భీమవరం గ్రామ వైసీపీ నాయకులు తర్రా శేషు, తాడి రమణ ,తాడి శ్రీను, తర్రా చందు, మోహనరావు, మురళీ, మహేష్,తాడి నాగేశ్వర రావు, స్వామినాయుడు తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

రెండు గ్రామాల్లో సీరో సర్వేలైన్స్ సర్వే

దేవరాపల్లి : మండలంలోని దేవరాపల్లి, కాశీపురం, గ్రామాల్లో శుక్రవారం సీరో సర్వేలైన్స్ సర్వే వైద్యాధికారిణి ఎస్. లలిత ఆధ్వర్యంలో రెండు బృందాలుగా ఏర్పడి ఈ రెండు గ్రామాల నుంచి 210 రక్త శాంపిల్ నమూనాలను చెన్నై ల్యాబ్ కు పంపుతున్నట్లు ఆమె తెలిపారు. ఇలా రక్తం నమూనాలు సేకరించడం వలన ఆయా గ్రామాలలో కరోనా వైరస్ వ్యాప్తి ఏ మేరకు వ్యాప్తి చెందుతుందో గుర్తించవచ్చని ఆమె తెలిపారు.అలాగే ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు ఈ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కాచివడపోసిన గోరువెచ్చని నీళ్ళు త్రాగాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పీ హెచ్ సి వైద్య బృంధం తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలి

జీవితం, జీవనోపాధి, ప్రజాస్వామ్య హక్కుల రక్షణకై పోరాటం

విశాఖపట్నం : సమాజంలో నేడు మహిళలపై జరుగుతున్న దాడులను హరికట్టాలని, ఆరోగ్య, ఆహార భద్రతకై ఉద్యమాలు నిర్వహించాలని మహిళా సంఘాల ప్రతినిధులు పిలుపునిచ్చారు. మహిళా జీవితం, జీవనోపాధి, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ తదితర డిమాండ్ల పరిష్కారానికి మహిళా సంఘాల దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా శుక్రవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద మహిళ సంఘాల ప్రతినిధులు నిరసన చేపట్టాయి. ఎ పి మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎ విమల, ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం లక్ష్మీ, చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కమిటీ మెంబెర్ లలితా, ఐద్వా నాయకురాలు ఈశ్వరమ్మ తదితరులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో తీవ్రమవుతున్న సామాజిక ,ఆర్థిక సంక్షోభం మహిళల జీవితాలను

సంక్షోభంలోకి నెట్టివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.కరోన సమయంలో మహిళలపై హింస ప్రమాద స్థాయికి చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు.పితృస్వామిక వ్యవస్థలో కుటుంబ భారం అంతా మహిళలపై పడుతోందని మహిళకు ఆరోగ్య భద్రతా కల్పించాల్సిన పాలకులు నేడు అవైపుగా చర్యలు చేపట్టడంలో వైఫల్యం చెందాయని అన్నారు. వైద్యాన్ని అందించే ప్రాథమిక బాధ్యత నుండి నేడు ప్రభుత్వం వైదొలగడంతో వైద్య సంరక్షణ కనుమరుగు అయ్యిందని అన్నారు. చాలా మంది మహిళలు నేడు కరోనా బారిన పడ్డారని వీరిలో అధిక శాతం గర్భిణి మహిళలు ఉన్నారని వీరికి పౌష్టిక ఆహారం అందించడం కానీ, రక్షణ పరికరాలు అందజేయడం కానీ ప్రభుత్వం చేయడం లేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పనికి ఆహార భద్రత పథకం పేదవారి కడుపు నింపడం లేదని విమర్శించారు. అంకెల గారడితో మభ్యపెట్టి పరిపాలన సాగిస్తున్న మోదీ ప్రభుత్వం నిరంకుశ వైఖరి విడనాడి మహిళా పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యంగా బద్దంగా పోరాడి సాధించుకున్న హక్కుల్ని హరించే విదంగా పరిపాలన సాగిస్తున్న విధానాలకు నిరసన గా ఉద్యమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

రోడ్లుకు మరమ్మతులు చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడండి

అచ్యుతాపురం : మండల కేంద్రమైన అచ్యుతాపురం లో నాలుగు రోడ్ల కూడలి నుండి నాలుగు వైపులా రోడ్లుకు మరమ్మతులు చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలని సిఐటియు మండల కార్యదర్శి కూంద్రపు సోమునాయుడు డిమాండ్ చేశారు . శుక్రవారం సిఐటియు ,ఎస్ఎఫ్ఐ , డివైఎఫ్ఐ , ఆద్వర్యంలో గుంతలుతో ఉన్న రోడ్లుకు మరమ్మతులు చేపట్టాలని రాస్తారోకో నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే రోడ్లుకు మరమ్మతులు చేపట్టాలని లేని ఎడల ప్రజా సంఘాల ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోలన నిర్వహిస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో డి అనీల్ , బి జాన్ , వంశీ , నూకరాజు , వెంకునాయుడు , అప్పారావు , అప్పలనాయుడు తదితరులు ఉన్నారు .

పశువులకు వచ్చే వ్యాధులపై జియో చాట్ యాప్‌లో అవగాహన

గొలుగొండ : గొలుగొండ మండలంలో జోగుంపేట గ్రామంలో శుక్రవారం రిలయన్స్ ఫౌండేషన్, పశు సంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జియో చాట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్.గణేష్ జియో చాట్ యాప్ ద్వారా పాడి పశువులలో ప్రస్తుతం ఉన్న వ్యాధుల గురించి పాడి రైతులకు పలు సూచనలు చేశారు. మండలంలో లంపి స్కిన్ డిసీస్ అనే వ్యాధి నెమ్మదిగా వ్యాప్తి చెందుతుందన్నారు. కావున రైతులందరు పశువులు కొనుగోలు చేసేటప్పుడు ఈ విషయాన్ని గమనించాలన్నారు. ఈ వ్యాధి కీటకాలు, మున్నేరులు ద్వారా వ్యాప్తి చెందుతుందని, కాబట్టి పశువుల శాలల చుట్టూ దోమ తెరలు అమర్చుకోవాలన్నారు. పశువుల ఒంటి మీద టినిక్స్ అనే మందును 4 మి.లీ. మందును 4 లీటర్ల నీటిలో కలిపి నోట్లోకి కంటిలోకి వెళ్ళకుండా పిచికారీ చేయాలన్నారు. అరగంట సేపు తర్వాత నీటితో శరీరాన్ని కడిగేయాలన్నారు. ఇలా చేయడం ద్వారా మున్నేర్ల ద్వారా వ్యాప్తి చెందే ఈ వ్యాధిని అరికట్టవచ్చునన్నారు. అడ్డర్వాంగ్ హెచ్ అనే మందును రోజుకు 10 మి.లీ నుండి 20 మి.లీ వరకు పశువులకు తాగించాలన్నారు. దీని వలన పశువుకు వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ పశు సంవర్ధక శాఖ టి.మంగపతిరావు ఎ.హెచ్.ఎ రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి వి.వెంకట రాముమరియు రైతులు పాల్గొన్నారు.

కనువిందు చేసిన బ్రహ్మకమలాలు

- ఒకేసారి విరబూసిన ఐదు బ్రహ్మకమలాలు

గాజువాక: ఉత్తర భారతదేశం హిమలయల్లో అరుదుగా కనిపించే బ్రహ్మకమలాలు గాజువాక మండలం అగనంపూడిలో సాయి ప్రసన్న రెసిడెన్సీలో కనువిందు చేసాయి. అపార్ట్మెంట్ లో నివసిస్తున్న శివ కుమార్ , లక్ష్మీ సుబ్రమణ్యేశ్వరీ ఇంట్లో శుక్రవారం రాత్రీ ఒక్కసారిగా ఐదు బ్రహ్మకమలం పుష్పాలు వికసించడంతో వాటిని చూసిన ఇంటి సబ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ఎక్కడో హిమలయాల్లో అరుదుగా కనిపించే బ్రహ్మకమలం పుష్పాలు తమ ఇంట్లో ఒకేసారి ఐదు పూలు పూయడంతో స్థానికులు కూడా వీటిని చూసేందుకు వస్తున్నారని అన్నారు.

అయితే ఒకేసారి ఇన్ని బ్రహ్మకమలం పుష్పాలు పూయడం శుభసూచికమని స్థానికులు తెలిపారు.

నేచర్ నెస్ట్ - నగరంలో రోగనిరోధక దుకాణం ప్రారంభం

విశాఖపట్నం : కోవిడ్ -19 మహమ్మారి మనందరికీ నేర్పించిన పాఠాలలో ఒకటి ఆరోగ్యంగా మరియు సంతోషంగా ఉండటమే. ఒకరి రోగనిరోధక శక్తిని కాపాడుకోవడం చాలా ముఖ్యం, సరైన మరియు ప్రామాణికమైన ఉత్పత్తులను ఎంచుకోవడం కూడా అవసరం. కాబట్టి, వైజాగైట్లకు ఇక్కడ ఒక శుభవార్త . 'నేచర్స్ నెస్ట్-ది ఇమ్యూన్ స్టోర్'నేడు శుక్రవారం నగరంలో ప్రారంభించబడింది. ఈ దుకాణం మంగళగిరి ఛాంబర్స్, విఐపి రోడ్ లో ఉంది మరియు ఉదయం 10 నుండి రాత్రి 9 వరకు తెరిచి ఉంటుంది. నేచర్స్ నెస్ట్ మొదటిసారిగా, A1 చిప్స్ (కోయంబత్తూర్ నుండి దక్షిణ భారతదేశం యొక్క నంబర్ 1 బ్రాండ్ స్నాక్స్) నుండి ఆరోగ్య కరమైన మరియు రుచికరమైన స్నాక్స్ మీ ముందుకు తెస్తుంది. వారు విస్తృత శ్రేణి షాహి చెంచా ఉత్పత్తులను కూడా ప్రారంభించారు (నోటి ఫ్రెషనర్లు మరియు రోగనిరోధక శక్తి బోన్‌బాన్‌లకు ప్రసిద్ధి చెందిన రాజస్థాన్ బ్రాండ్). నూనెలు, కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్స్, ఫ్రూట్ స్క్వాష్‌ల నుండి వర్గీకరించిన చాక్లెట్లు మరియు కుకీల వరకు, మీరు ఇప్పుడు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి లభించే ఉత్పత్తులను తీసుకొని మీ రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో సహాయపడతారు.

ఉత్పత్తుల యొక్క కొన్ని వివరణలు క్రింద ఇవ్వబడ్డాయి:

సహజ మరియు రుచికరమైన ఇమ్యునో కాండీ బోన్‌బాన్స్ ఈ రిఫ్రెష్ బోన్‌బాన్‌ల యొక్క తీపి మరియు ఉబ్బెత్తుగా బయటపడండి. భోజనం తర్వాత ఒక బోన్‌బాన్‌ను పాప్ చేసి, పగటిపూట తేడాను అనుభవించండి. ఇది జీర్ణక్రియకు సహాయపడటమే కాకుండా మీ రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. ఎనిమిది రుచులలో లభిస్తుందిబీ మీకు ఇష్టమైనదాన్ని ఎంచుకోండి మరియు దానికి షాట్ ఇవ్వండి!

కొబ్బరినూనె : కొబ్బరి నూనెలో యాంటీవైరల్, యాంటీ బాక్టీరియల్ ఎఫెక్ట్స్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ ప్రయోజనాలు ఉన్నాయని మీకు తెలుసా? అవును, స్వచ్ఛమైన చల్లని-నొక్కిన కొబ్బరి నూనె ప్రయోజనాల శ్రేణిని అంటారు. కొబ్బరి నూనె డయాబెటిస్‌కు సహాయపడుతుంది. ఇది ఆరోగ్యకరమైన కొవ్వు ఆమ్లాలను కలిగి ఉంటుంది మరియు కొన్ని సంతృప్త కొవ్వులు ఎక్కువగా ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని పెంచడంలో సహాయపడుతుంది. కోల్డ్ ప్రెస్డ్ కొబ్బరి నూనె జీవక్రియను పెంచుతుంది మరియు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది చర్మ సంరక్షణ, దంత పరిశుభ్రత మరియు ఆయిల్ లాగడం కోసం కూడా ఉపయోగిస్తారు. నేచర్ గూడు నుండి చల్లటి-నొక్కిన నూనెలలో ఒకదాన్ని తీసుకోవడాన్ని కోల్పోకండి.

అరటి చిప్స్ : హే, ఇప్పటి నుండి మీరు చిప్స్ మీద మంచ్ చేసినందుకు అపరాధ భావన అవసరం లేదు! ఎందుకు? ఎందుకంటే మీరు ఇప్పుడు దక్షిణ భారతదేశం యొక్క గుండె నుండి మంచిగా పెళుసైన, ఉప్పగా, రుచికరమైన మరియు ఆరోగ్యకరమైన చిరుతిండి ప్యాకెట్ తీసుకోవచ్చు. అల్ట్రా-సన్నని అరటి పొరలను కొబ్బరి నూనెలో వేయించి, సుగంధ ద్రవ్యాల కనీస ఉపయోగాలు ప్రత్యేకమైనవి. నేచర్ గూడులో మాత్రమే లభించే రుచికరమైన చిప్‌లను కోల్పోకండి.

డార్క్ చాక్లెట్లు : డార్క్ చాక్లెట్లు యాంటీఆక్సిడెంట్ల యొక్క శక్తివంతమైన మూలం మరియు మీ హృదయాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయని మీకు తెలుసా? రుచికరమైన వంటకంలో మునిగి తేలుతూ, మిమ్మల్ని మీరు విలాసపర్చాల్సిన సమయం ఇది. కాబట్టి, మా ప్రత్యేకమైన మరియు గొప్ప ఇంటెన్స్ డార్క్ షుగర్-ఫ్రీ చాక్లెట్లను మీ కార్ట్‌లో చేర్చడానికి మిస్ అవ్వకండి.

యూకలిప్టస్ ఆయిల్ : ఇప్పుడు, ఇక్కడ శుభవార్త ఉంది! ప్రకృతి గూడు ఊటీ- క్వీన్ ఆఫ్ హిల్ స్టేషన్ల నుండి స్వచ్ఛమైన యూకలిప్టస్ నూనెను మీ ముందుకు తెస్తుంది. ఆయిల్ ఔషధ లక్షణాలకు పేరుగాంచిన ఈ నూనె కీళ్ల మరియు కండరాల నొప్పులను తగ్గిస్తుంది. శ్వాసకోశ సమస్యలను తొలగించడంలో కూడా ఇది సహాయపడుతుంది. బాష్పీభవనం సమయంలో ఇది ప్రభావవంతంగా ఉంటుందని చెబుతారు.

రంగురంగుల షార్బాట్స్ : మీరు భారతీయ షార్బాట్స్ లేదా రిఫ్రెష్ పానీయాల అభిమాని అయితే, మీరు చార్లీ యొక్క పండు మరియు డ్రై ఫ్రూట్ స్క్వాష్‌లను మిస్ చేయకూడదు! ఈ ప్రసిద్ధ షార్బాట్లను సాధారణంగా చల్లగా వడ్డిస్తారు మరియు మీ హృదయాన్ని ఆకర్షిస్తుంది. మా విస్తృత శ్రేణి కూల్ స్క్వాష్‌లను ప్రయత్నించండి మరియు మీరే చైతన్యం నింపండి.

వనదుర్గ ఆలయంలో ఘనంగా చండీ హోమం

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువైయున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హోమము ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నేశ్వర పూజ, పుణ్యహ వచనం,అమ్మవారికి మూల,మంత్ర జపములు, సప్తపతి పారాయణములు నిర్వహించారు.11 గం.లకు పూర్ణహుతి గావించారు. పూజా కార్యక్రమాలను వేదపండితులు,అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.వేద పండితుల వేద ఆశీర్వాదములు అనంతరం తీర్థ,ప్రసాదములు అందజేశారు.

ఈ నెల 30న ప్రకృతి వందనం కార్యక్రమం

బిజెపి గిరిజన మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకులగాంధీ

కొయ్యూరు : ఐఎంసిటిఎఫ్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణా వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రకృతి వందనం కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని బిజెపి గిరిజన మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకుల గాంధీ పేర్కొన్నారు. ఆగస్టు 30న ఉదయం 10 గంటలకు దేశవ్యాప్తంగా కోటి మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గననున్నారన్నారు. సనాతనకాలం నుంచి ప్రకృతిని పూజించే భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు మన భావితరాలకు అందించాలనే ముఖ్య ఉద్దేశ్యమే ఈ కార్యక్రమమన్నారు. హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమం ఫేస్‌బుక్‌లో వీక్షిస్తూ ఇంటి వద్దనే జరుపుకోవచ్చునన్నారు. సహజంగా ప్రకృతి నుంచి వచ్చే ఫలాలతో మానవుడు సంతృప్తి చెందకుండా దురాశతో సహజవనరుల దుర్వినియోగం చేస్తూ ప్రకృతిని నాశనం చేయడం ద్వారా ప్రకృతి విళయతాండవం చేసిన సందర్భాలు అనేకం మనం చూశామన్నారు. ఈ కరోనా మహమ్మారి కూడా అందులో భాగమన్నారు. కావున ప్రకృతిని ప్రేమించి, పూజించి సంరక్షించుకోవడం మనందరి బాధ్యత అని ఈ విషయం యువతరాలకు తెలిపే విధంగా ఇటువంటి కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. ఆగస్టు 30న జరిగే ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా నుంచి కూడా ప్రజలు స్వచ్ఛంధంగా పాల్గని జయప్రదం చేయాలని కోరారు.

గల్లంతైన నున్న రామకృష్ణారావు మృతదేహం లభ్యం

యానాం : ఈ నెల 26న ఎదుర్లంక జి.ఎం.సి.బాలయోగి వారధి పైనుండి గోదావరిలో దూకి ఆత్మహత్యకు పాల్పడిన యానాం జి ప్రియ నగర్ కు చెందిన ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ వ్యవస్థాపకులు ,చైల్డ్ లైన్ అడ్వైజర్ నున్న వెంకట రామకృష్ణారావు మృతదేహం శుక్రవారం ఉదయం టైడల్ లాక్ సమీపంలో లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు .మృతదేహానికి పంచనామా చేసి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు .ఆ పేరు గల కారణాలు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు .దరియాలతిప్ప అవుట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోదావరి ప్రాంతంలో గుర్తుతెలియని మృతదేహం ను కొనుక్కోవడం జరిగింది అని మృతదేహం బాగా డామేజ్ అవడంతో అక్కడనే మృతదేహానికి పంచనామా చేసినట్లు తెలిపారు .

వినియోగదారుల హక్కుల సంఘం ఏపీ ఉపాధ్యక్షుడిగా 'దొడ్డి చంద్రశేఖర్' నియామకం

అనకాపల్లి ..ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ సంఘం " ఉపాధ్యక్షులుగా " దొడ్డి చంద్రశేఖర్ నియమించబడ్డారు. ఆయన ప్రశాంతి నికేతన్ విద్య సంస్థలకు డైరెక్టర్ గా కొనసాగుతున్నారు. గతకొన్ని సంవత్సరములుగా ఆయన చేస్తున్న సేవలను గుర్తించి సంస్థ జాతీయ అధ్యక్షులు నవీన్ శర్మ గారు, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు వికాస్ పాండే గార్ల ఆధ్వర్యంలో ఈ నియామకం జరిగింది. ఈ సందర్భంగా చంద్ర శేఖర్ మాట్లాడుతూ క్రీడారంగానికి తన తండ్రి దొడ్డి అప్పారావు మాస్టారు గారు ఎనలేని సేవచేసారని ఆయన తనకు మార్గదర్శకులు అని గుర్తుచేసుకున్నారు. తాము అవగాహన సదస్సులు, సెమినార్ లు , రోడ్డుషోలను నిర్వహించామని, రాబోయే రోజులలో 2019 నూతన చట్టంపై ఆంధ్రప్రదేశ్ 13 జిల్లాలలో వినియోగదారుల అవగాహాన, హక్కులు బాధ్యతలపై అనేక రోడ్డుషోలను మినిస్ట్రీ అఫ్ ఫుడ్ అండ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్, కన్స్యూమర్ అఫైర్ సహకారంతో నిర్వహిస్తామన్నారు.

ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ వినియోగదారు హక్కుల సంఘం ఉపాధ్యక్షుడిగా నియమించబడటం పట్ల చంద్రశేఖర్ ను , దాడి రత్నాకర్(డైట్ ఇంజినీరింగ్ కాలేజీ చైర్మన్), డి.వి.శ్రీనివాసరావు (ప్రశాంతి నికేతన్ విద్య సంస్థల చైర్మన్) వికాస్ పాండే (ఏ. పి స్టేట్ ప్రెసిడెంట్) , ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, క్రీడాకారులు హర్షం వ్యక్తం చేసారు.

ప్రధానమంత్రి జన్‌ధన్ యోజనకు ఆరు వసంతాలు

ఢిల్లీ : సమాజంలో నిరాదరణకు, సామాజికంగా-ఆర్థికంగా నిరాకరణకు గురవుతున్న వర్గాలకు మద్దతు ఇచ్చి ఆర్థిక కార్యకలాపాల్లో అందరినీ భాగస్వాములను చేయడానికి ఆర్థికమంత్రిత్వ శాఖ కట్టుబడింది. సమ్మిళిత వృద్ధికి దోహదపడే ఫైనాన్షియల్ ఇంక్లూజన్ (ఆర్థిక కార్యకలాపాల్లో అందరి భాగస్వామ్యం) ప్రభుత్వ జాతీయ ప్రాధాన్యత. వ్యవస్థీకృత ఆర్థిక వ్యవస్థలోకి పేద వర్గాల పొదుపు పెట్టుబడులు తేవడం ద్వారా వారికి ఆదాయ వనరు అందుబాటులోకి తేవడం అత్యంత ప్రధానం. అవసరం ఏర్పడినప్పుడు తమ ఖాతాల్లో నుంచి సొమ్ము ఉపసంహరించుకునే ఆదాయవనరు అందుబాటులో ఉంచడం వల్ల ఆ కుటుంబాలు అవాంఛనీయ వడ్డీ వ్యాపారుల కబంధ హస్తాల్లో చిక్కుకోకుండా ఉంటారు.ఈ హామీ నెరవేర్చే దిశగా చేపట్టిన ప్రధాన కార్యక్రమమే ప్రధానమంత్రి జన్ ధన్ యోజన. ప్రపంచంలోని అతి పెద్ద ఫైనాన్షియల్ ఇంక్లూజన్ కార్యక్రమాల్లో ఇదొకటి. 2014 ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిఎంజెడివైని ప్రకటించారు. అదే నెల 28వ తేదీన ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ విషవలయం నుంచి పేదలు విముక్తులవుతున్న పర్వదినంగా దీన్ని నిర్వహించుకోవాలని ప్రధానమంత్రి అన్నారు. పిఎంజెడివై 6వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆ పథకం ప్రాధాన్యతను పునరుద్ఘాటిస్తూ ''మోదీ ప్రభుత్వం ప్రజాసంక్షేమ లక్ష్యంతో చేపట్టిన ఆర్థిక కార్యక్రమాలకు పునాది ప్రధానమంత్రి జన్ ధన్ యోజన'' అన్నారు.

''ప్రత్యక్ష నగదు బదిలీ కావచ్చు, కోవిడ్-19 ఆర్థిక సహాయం, పిఎం-కిసాన్, ఎంజిఎన్ఆర్ఇజిఏ వేతనాల పెంపు, జీవిత, ఆరోగ్యబీమా కవరేజి కల్పన, యువజనుల్లో ప్రతీ ఒక్కరికీ బ్యాంకు ఖాతాలు అందించడంలో తొలి అడుగు వంటి పిఎంజెడివై నిర్దేశిత లక్ష్యాలన్నీ ఇంచుమించుగా పూర్తయ్యాయి'' అని ఆమె చెప్పారు. ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయమంత్రి అనురాగ్ ఠాకూర్ కూడా ఈ సందర్భంగా పిఎంజెడిడైపై తన ఆలోచనలు పంచుకున్నారు. ''ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో పిఎంజెడివై బ్యాంకింగ్ సదుపాయాలు అందుబాటులో లేని వారిని బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకొచ్చింది. భారత ఆర్థిక నిర్మాణాన్ని విస్తరించింది.

40 కోట్ల మందికి పైగా ఖాతాదారులకు ఫైనాన్షియల్ ఇంక్లూజన్ కల్పించింది. ఈ పథకం లబ్ధిదారుల్లో అధిక సంఖ్యలో మహిళలే ఉన్నారు. గ్రామీణ ఖాతాలే ఇందులో అత్యధికం'' అని ఆయన చెప్పారు. ''నేటి కోవిడ్-19 కల్లోలిత సమయంలో సమాజంలో సరైన రక్షణ లోపించిన కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడం, సాధికారత సాధన డిబిటి ద్వారా ఎంత వేగంగా, నిరంతరాయంగా సాధించామో మనం కళ్లారా చూశాం. పిఎం జన్ ధన్ ఖాతాల ద్వారా నిర్వహించిన డిబిటి ప్రభుత్వం అందించిన ప్రతీ ఒక్క రూపాయి లబ్ధిదారులకు నేరుగా చేరడానికి భరోసాగా నిలిచింది. వ్యవస్థాత్మకమైన లీకేజిలకు అడ్డుకట్ట వేసింది'' అన్నారు.

త్వరలో వాయుసేనలోకి

రాఫెల్ యుద్ధ విమానాలు

న్యూఢిల్లీ: ఫ్రన్స్ నుంచి కొనుగోలు చేసిన రాఫెల్ యుద్ధ విమానాలను భారత వాయుసేనలో ప్రవేశపెట్టేందుకు రంగం సిద్ధమైంది. తొలి విడతలో భాగంగా ఇటీవల భారత్‌కు అందిన ఐదు రాఫెల్ యుద్ధ విమానాలు సెప్టెంబర్ 10న ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో భాగం కానున్నాయి. హర్యానాలోని అంబాలా వైమానిక స్థావరంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ లాంఛనంగా ఆ విమానాలను భారత వైమానిక దళం (ఐఏఎఫ్)లో ప్రవేశపెట్టనున్నారు. ఈ కార్యక్రమానికి ఫ్రాన్స్ రక్షణ మంత్రి ఫ్లోరెన్స్ పార్లీ కూడా హాజరుకానున్నారు. ఈ మేరకు భారత్ నుంచి ఆయనకు ఆహ్వానం పంపించారు. కాగా, వచ్చే నెల 4 నుంచి 6 వరకు రష్యాలో జరిగే షాంఘై సహకార సంస్థ సభ్య దేశాలకు చెందిన రక్షణ మంత్రుల సమావేశంలో రాజ్‌నాథ్ పాల్గొననున్నారు. ఆయన ఆ పర్యటన ముగించుకుని రాగానే సెప్టెంబర్ 10న రాఫెల్ యుద్ధవిమానాలను వైమానిక దళంలో ప్రవేశపెట్టే కార్యక్రమం జరుగుతుందని రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి. భారత ప్రభుత్వం ఫ్రాన్స్ నుంచి మొత్తం 36 రాఫెల్ యుద్ధ విమానాలను కొనుగోలు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నది. ఈ ఒప్పందం విలువ రూ.60 వేల కోట్లు. ఒప్పందంలో భాగంగా ఫ్రాన్స్‌కు చెందిన డస్సాల్ట్ ఏవియేషన్ సంస్థకు భారత్ ఇప్పటికే సగానికిపైగా డబ్బు ముట్టజెప్పింది. ఈ నేపథ్యంలో తొలి విడతలో ఫ్రాన్స్ ఐదు రాఫెల్ విమానాలను భారత్‌కు అందించింది. అందులో మూడు సింగిల్ సీటర్ విమానాలు కాగా, రెండు డబుల్ సీటర్ విమానాలు ఉన్నాయి. భారత వాయుసేనకు చెందిన 17 గోల్డెన్ ఆరోస్ స్క్వాడ్రన్‌లో రాఫెల్ విమానాలు భాగం కానున్నాయి.

రెండేళ్లుగా ఎదురుచూస్తున్నా.. ఎందుకో తెలుసా?

న్యూఢిల్లీ : కరోనా కారణంగా ఐపీఎల్ 13వ సీజన్ ఆరు నెలలు వాయిదా పడినా అటు అభిమానులు, ఇటు క్రికెటర్లు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎప్పుడెప్పుడు ఈమెగా ఈవెంట్ ప్రారంభమవుతుందా అని వేచి చూస్తున్నారు. మరికొద్ది రోజుల్లోనే అందర్నీ ఆకట్టుకునేలా నిర్వహించాలని బీసీసీఐతో పాటు, యూఏఈ క్రికెట్ బోర్డు కూడా తీవ్రంగా కష్టపడుతోంది. ఈ క్రమంలోనే అన్ని ఫ్రాంఛైజీలు ఇప్పటికే దుబాయ్, అబుదాబికి చేరుకున్నాయి. అయితే, దుబాయ్‌లో బస చేస్తున్న జట్లలో కొన్ని క్వారెంటైన్ సమయాన్ని పూర్తి చేసుకోగా దిల్లీ క్యాపిటల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ గడువు రేపటితో ముగుస్తుంది. దీంతో చెన్నై, ఆర్సీబీ, రాజస్థాన్, పంజాబ్ జట్లు ఔట్‌డోర్‌లో ప్రాక్టీస్ మొదలు పెట్టాయి.

మరోవైపు అబుదాబికి వెళ్లిన ముంబయి ఇండియన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ మరో వారం రోజులు క్వారెంటైన్‌లో ఉండాల్సిన పరిస్థితి తలెత్తింది. అక్కడ కరోనా తీవ్రత ఎక్కువగా ఉండడంతో

అధికారులు కఠిన ఆంక్షలు అమలు చేస్తున్నారు. దీంతో ఆ రెండు జట్ల పరిస్థితి మరోలా ఉంది. ఈ క్రమంలోనే పలువురు కోల్‌కతా క్రికెటర్లు గురువారం పలు వీడియోల్లో మాట్లాడారు. వాటిని ఆ జట్టు ట్విటర్‌లో పంచుకుంది. ఈ సందర్భంగా ఇండియా ఏ క్రికెటర్ కమలేశ్ నాగర్‌కోటి మాట్లాడాడు. 2018లోనే ఆ జట్టుకు ఎంపికైనా కమలేశ్ ఇప్పటి వరకు ఐపీఎల్‌లో మ్యాచ్‌లు ఆడలేకపోయాడు. ఈసారి ఆడేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లు చెప్పాడు. 'ఈసారి ఐపీఎల్ ఆడేందుకు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. ఎందుకంటే దీని కోసం రెండేళ్ల నుంచి నిరీక్షిస్తున్నా. చివరికి ఇప్పుడా అవకాశం వచ్చింది. కాబట్టి నేనెంతో ఆనందంగా ఉన్నా. గాయాల కారణంగా ఇంతకుముందు సీజన్లలో ఆడలేకపోయా. తర్వాత ముంబయిలో ఎంతో కష్టపడి సాధన చేశాను. మానసికంగా ఎలా సన్నద్ధమవ్వాలనే విషయాలపై అవసరమైనప్పుడల్లా మా సహాయక సిబ్బందిని సంప్రదించా. అలాగే ఏడాది కాలంగా ఆటకు దూరమయ్యా. ఆ సమయంలో కుటుంబంతో కలిసి సరదాగా ఉండే అవకాశం దొరికింది. అలాగే ఇంతకుముందు పుస్తకాలు చదివే అలవాటు లేకుండేది. ఇప్పుడు అది కూడా ప్రారంభించా. ఇంట్లోనే శారీరక వ్యాయామాలు కూడా సాధన చేశా. ఇప్పుడు కోల్‌కతాకు బౌలింగ్ చేసే అవకాశం వస్తే తప్పకుండా మంచి ప్రదర్శన చేస్తా. కేకేఆర్ తరఫున ఆడటం కోసం ఆసక్తిగా ఉన్నా' అని కమలేశ్ పేర్కొన్నాడు.

ఎదురుకాల్పుల్లో నలుగురు ఉగ్రవాదుల హతం

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లోని షోపియాన్ జిల్లాలో జరిగిన ఎదురు కాల్పుల్లో నలుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. కిలూర ప్రాంతంలో ఉగ్రవాదులు తలదాచుకున్నారన్న సమాచారం మేరకు భద్రతా దళాలు శుక్రవారం గాలింపు చర్యలు చేపట్టాయి. వీరి రాకను గమనించిన ఉగ్రవాదులు భద్రతా సిబ్బంది పైకి కాల్పులకు తెగబడ్డారు. దీంతో ఎదురుకాల్పుల్లో చోటుచేసుకున్నాయి. ఈ కాల్పుల్లో నలుగురు ఉగ్రవాదులు మరణించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఆపరేషన్ కొనసాగుతోందని, ఉగ్రవాదులు ఏ ఉగ్ర సంస్థకు చెందినవారనే వివరాలు తెలియాల్సి ఉందని అధికారులు పేర్కొన్నారు.

జపాన్ ప్రధాని షింజో అబే రాజీనామా.!

టోక్యో : ఆరోగ్య సమస్యల కారణంగా తాను పదవి నుంచి వైదొలుగుతున్నట్లు జపాన్ ప్రధాని షింజో అబే శుక్రవారం అధికారికంగా ప్రకటించారు. పెద్ద ప్రేగులో కణితి ఏర్పడటంతో ఈ మధ్య ఆరోగ్యం మరింత క్షీణించి ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. 'గత నెల రోజులుగా నా ఆరోగ్య పరిస్థితి పూర్తిగా మారింది. శారీరకంగా బాగా అలసిపోతున్న. వైద్యులను సంప్రదిస్తే వ్యాధి తిరగబడింది' అని చెప్పారని ఆయన స్థానిక మీడియాకు తెలిపారు. ప్రజలు తనపై పెట్టిన బాధ్యతలను పూర్తిస్థాయిలో నిర్వర్తించలేక పోతున్నందున పదవిలో కొనసాగకూడదని నిర్ణయించుకున్నానని వెల్లడించారు. రాజకీయాల్లో ఫలితాలను సాధించడం చాలా ముఖ్యమని, అనారోగ్యం కారణంగా రాజకీయ నిర్ణయాల్లో తాను విఫలమయ్యానని ఆవేదన వ్యక్తం చేశారు. తన పదవీ కాలం పూర్తి చేయలేకపోయినందున ప్రజలకు క్షమాపణలు చెప్పారు.

కరోనా ఎఫెక్ట్ : ఐటీ కంపెనీల లాభాలపై తీవ్ర ప్రభావం...



బెంగళూరు: కరోనా మహమ్మారి అన్ని రంగాలపై తీవ్ర ప్రభావం చూపింది. దీంతో ఆయా రంగాలు నష్టాల్లో కూరుకు పోయాయి. అయితే ఐటీ రంగంపై ఇది ప్రత్యక్షంగా చూపకపోయినా.... పరోక్షంగా ఎక్కువ ప్రభావం చూపింది. ఐటీ కంపెనీల క్లయింట్స్‌కు డిమాండ్ లేక, ఖర్చులు తగ్గించుకునే తదితర అంశాలు సాఫ్టవేర్ రంగంపై ప్రభావం చూపాయి. ఇప్పటికే వేతనాలు పెంచకపోవడం లేదా కొంతమంది ఉద్యోగులను తొలగించిన సందర్భాలు కూడా ఉన్నాయి. ప్రాజెక్టులు లేక ఉద్యోగులను బెంచ్ పైన కూర్చుండబెట్టారు. ఐటీ సర్వీసెస్ కంపెనీలు ఇన్ఫోసిస్, టీసీఎస్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ తమ ఉద్యోగులను బెంచీకి పరిమితం చేసే వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతోందట. క్లయింట్స్ ప్రాజెక్టులు క్యాన్సిల్ చేయడం లేదా ప్రస్తుత పరిస్థితుల్లో వాయిదా వేస్తుండటంతో ఐటీ కంపెనీలుతమ ఉద్యోగులను బెంచీలకు పరిమితం చేసే వారి సంఖ్య పెరుగుతున్నది. ప్రాజెక్టులు క్యాన్సిల్ కావడం, కొత్త ప్రాజెక్టులు తగ్గిపోవడం, క్లయింట్స్ వాయిదా వేయడం వంటి వివిధ కారణాలతో ఉద్యోగులు బెంచీకి పరిమితం కావడంతో ఐటీ కంపెనీల లాభాలు తగ్గే అవకాశాలు ఉన్నాయి. '' ప్రాజెక్టులు అప్పగించని ఉద్యోగులను బెంచీకి పరిమితం చేయడం '' అంటారు. గతేడాది ఈ పరిస్థితి పూర్తి భిన్నంగా ఉన్నది. సాఫ్ట్ వేర్ సేవల ఎగుమతిదారులు డిజిటల్ టెక్నాలజీ ఆధ్వర్యంలో సేవా డిమాండ్ తీర్చడానికి తక్కువ మంది ఉద్యోగులతో ఎక్కువ పని నిర్వహించే వ్యూహం వల్ల బెంచీకి పరిమితమయ్యే వారు లేకపోవడం లేదా తక్కువగా ఉండటం జరిగింది. కానీ ఇప్పుడు కరోనా కారణంగా ప్రాజెక్టుల ఆలస్యం, రద్దు ప్రభావం పడింది. కొత్త ప్రాజెక్టులపై తిరిగి పనిచేసేందుకు ఉద్యోగులకు శిక్షణ ఇస్తున్నట్లు ఐటీ కంపెనీలు వెల్లడిస్తున్నాయట. అందుబాటులోని, కొత్తగా వస్తున్న ప్రాజెక్టుల అవకాశాలను అందిపుచ్చుకొని, డిమాండ్ తీర్చడానికి శిక్షణ పొందిన టాలెంట్‌ను వినియోగించుకుంటామని చెబుతున్నాయి. ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో ఉద్యోగులను కాపాడుకోవడం తమ ప్రాధాన్యత అని విప్రో సహా వివిధ ఐటీ కంపెనీలు చెబుతున్నాయి. కొన్ని ప్రాజెక్టుల రద్దు లేదా ఆలస్యం వల్ల కొంతమంది ఉద్యోగులు బెంచీ పైకి వెళ్లారని, అయితే క్రమంగా కొత్త ప్రాజెక్టులు వస్తున్నట్లు చెబుతున్నాయి. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో ట్రైనీలు మినహాయించి ఇన్ఫోసిస్‌లో ఉద్యోగుల వినియోగ రేటు 81.2 శాతంగా ఉన్నది. ఇది అంతకుముందు క్వార్టర్‌లో 83.5 శాతంగా ఉంది. బెంచీకి పరిమితయ్యే వారి సంఖ్య పెరుగుతోందని ఐటీ నిపుణులు చెబుతున్నారు. అయితే రానున్న కాలంలో ఐటీ సంస్థలకు ఎక్కువ ప్రాజెక్టులు వస్తాయని దిగ్గజ కంపెనీలు భావిస్తున్నాయి. అమెరికాలో త్వరలో ఎన్నికలు ఉన్నాయని, ప్రస్తుతం మందగమనం కనిపించినా పరిస్థితి మెరుగుపడుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

కోపంగా ఉన్నప్పుడు ఆహారం తినకూడదు..

ఒకవేళ తింటే ఏమవుతుందంటే..!

సాధారణంగా మనుషులు కోపానికి గురైనప్పుడు అన్నం తినకుండా అలుగుతుంటారు. మరికొంతమందైతే ఏం చేయాలో అర్థంకాక ఆహారం తింటుంటారు. అయితే తాజా అధ్యయనంలో తేలిన విషయం ఏంటంటే.. ఆగ్రహానికి గురైనప్పుడు ఎటువంటి ఆహారం తీసుకోకూడదని వెల్లడించారు. ఒకవేళ తింటే ఏమవుతుందో కూడా వివరణ ఇచ్చారు. మరి కోపం వచ్చినప్పుడు ఏం చేయాలో కింది పైచనలు చదివి తెలుసుకోండి. మనిషి కోపం లేదా ఒత్తిడికి గురైనప్పుడు నాడీ వ్యవస్థ ''ఫైట్-అండ్-ఫ్లైట్'' ఒత్తిడి ప్రతిస్పందనను సక్రియం చేయడం ద్వారా శరీరం ప్రతిస్పందిస్తుంది. అంతేకాదు ఇది కార్టిసాల్ స్థాయిల పెరుగుదలకు కూడా దారితీస్తుంది. దీనివల్ల చిరాకు, పరధ్యానం వంటివి హఠాత్తుగా కనిపిస్తాయి. కోపంలో ఉన్నప్పుడు ఆహారం తినడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదు.

కారణం :

కోపంగా, ఆత్రుతగా ఉన్నప్పుడు మొత్తం అంతర్గత వ్యవస్థను ప్రభావితం చేస్తుందని లైఫ్‌స్టైల్ కోచ్ ల్యూక్ కౌటిన్హో చెప్పుకొచ్చారు. మనిషికి రెండు నాడీ వ్యవస్థలున్నాయి. అవి ఒకటి సానుభూతి, రెండోది పారాసింపథెటిక్ నాడీ వ్యవస్థ. ఇవి రెండూ భిన్నంగా పనిచేస్తాయి. మనిషి కోపంగా ఉన్నప్పుడు సానుభూతి నాడీ వ్యవస్థ సక్రియం అవుతుంది. దీని ఫలితంగా జీర్ణక్రియ ప్రక్రియ ఆగిపోతుంది. దీంతోపాటు రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగిపోతాయి. దీంతో తిన్న ఆహారం జీర్ణం కావడం, శరీరంలో పోషకాలను గ్రహించడం కష్టమవుతుంది. మనిషి ప్రశాంతంగా ఉన్నప్పుడు పారాసింపథెటిక్ నాడీ వ్యవస్థ పనిచేస్తుంది. దీనివల్ల కార్టిసాల్ స్థాయి, రక్తపోటు తగ్గుతుంది. ఫలితంగా శరీరం ఆహారాన్ని సులభంగా జీర్ణం చేసుకోవడం, గ్రహించడం ప్రారంభిస్తుంది.

సాధారణ సమస్యలు :

కోపంగా ఉన్నప్పుడు తినడం వల్ల ఉబ్బరం, యాసిడ్ రిఫ్లక్స్, డయేరియా వంటి కడుపు సంబంధిత సమస్యలకు దారితీస్తుందని లూకా చెప్పారు. ఐబిఎస్, పెద్దప్రేగు శోథతో బాధపడేవారికి ఈ లక్షణాలు అధ్వాన్నంగా ఉంటాయి. అలాంటప్పుడు తినే ఆహారాన్ని విచ్ఛిన్నం చేయడానికి సరైన బ్యాక్టీరియా లేదు. కండరాల సంకోచం వల్ల మింగడం కూడా కష్టమవుతుంది. శరీరం ఆహారాన్ని జీర్ణించుకోలేక పోషకాలను గ్రహించదని లూకా చెప్పారు.

ఏం చేయాలి?

కోపంగా ఉన్నప్పుడు భోజనం తినడం ఎవరికీ మంచిది కాదు.ముఖ్యంగా కడుపు సంబంధిత సమస్యలతో బాధపడేవారు తినకుండా ఉండాలి. దేనితోనైనా కలత చెందుతుంటే.. మొదట ప్రశాంతంగా ఉండటానికి సమయం కేటాయించాలి. కొద్దిసేపు విశ్రాంతి తీసుకోవడం మంచిది. ఆ సమయంలో ఎక్కువ శ్వాస తీసుకోవడం ఉత్తమం. మామూలు స్థితికి వచ్చినప్పుడు కడుపు నిండా ఆహారం తినాలి. ఆ సమయంలో ఆహారాన్ని బాగా నమలాలి. ఆహారం తీసుకున్న తర్వత తీవ్రమైన పనులు చేయకూడదు. భోజనం చేసేటప్పుడు రక్తపోటు పెరుగుతుంది. అందుకే తిన్న తర్వాత వ్యాయామం, స్నానం చేయకూడదంటున్నారు లూకా.

4 బంతులు 4 వికెట్లు 2 సార్లు..

ఇంటర్‌నెట్ డెస్క్: అంతర్జాతీయ క్రికెట్లో అరుదైన ఘనతలు ఎన్నో ఉన్నాయి. ఆరు బంతుల్లో ఆరు సిక్సర్లు, త్రిశతకాలు నమోదు చేయడం, హ్యాట్రిక్ వికెట్లు తీయడం, ఒకే టెస్టులో 10 వికెట్లు పడగొట్టడం వంటివి ఎన్నో చూశాం. కానీ ఒకే ఒక్క ఆటగాడు మాత్రమే నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లు రెండుసార్లు తీసి చరిత్ర సృష్టించాడు. అతడే శ్రీలంక వెటరన్ పేసర్ లసిత్ మలింగ. శుక్రవారం (ఆగస్టు 28) అతడు 37వ వసంతంలోకి అడుగుపెట్టాడు. ఐసీసీ వన్డే ప్రపంచకప్-2007లో మలింగ తొలిసారి నాలుగు వికెట్ల ఘనత సాధించాడు. దక్షిణాఫ్రికాపై 210 పరుగుల లక్ష్యాన్ని కాపాడుకొనేందుకు అతడు విశ్వప్రయత్నమే చేశాడు. వరుసగా నాలుగు వికెట్లు తీయడంతో గెలిపిస్తాడనే అనుకున్నారు. లక్ష్య ఛేదనలో దక్షిణాఫ్రికా 44 ఓవర్లకే 200 పరుగుల మైలురాయిని దాటేసింది. కలిస్ వంటి మేటి ఆల్‌రౌండర్ క్రీజులో ఉన్నాడు. ఆ క్రమంలో 44.5వ బంతికి పొలాక్ (13), 44.6వ బంతికి ఆండ్రూ హాల్ (0)ను పెవిలియన్ పంపించాడు. అప్పుడు స్కోరు 206. మళ్లీ 47వ ఓవర్‌కు బంతి అందుకున్నాడు. తొలి బంతికి జాక్వెస్ కలిస్ (86), తర్వాతి బంతికి మఖాయ ఎన్తిని (0)ని ఔట్ చేసి ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచాడు. చేయాల్సిన స్కోరు తక్కువే ఉండటంతో సఫారీలు విజయం సాధించారు.

'విద్యార్థుల బాధను అర్థం చేసుకోగలను'

న్యూఢిల్లీ: సెప్టెంబర్‌లో జరగాల్సిన జేఈఈ, నీట్ పరీక్షలు వాయిదా వేయాలని దేశవ్యాప్తంగా విద్యార్థులు ముక్తకంఠంతో నినదిస్తున్నారు. కానీ ప్రభుత్వం మాత్రం ఎట్టి పరిస్థితుల్లో పరీక్షలు నిర్వహించి తీరుతామని మొండిగా తేల్చి చెప్పింది. అయితే చాలామంది ప్రముఖులు విద్యార్థుల పక్షాన నిలబడుతూ పరీక్షలు వాయిదా వేయాలని కేంద్రాన్ని కోరుతున్నారు. తాజాగా కాంగ్రెస్ తాత్కాలిక అధినేత్రి సోనియా గాంధీ ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థుల బాధను అర్థం చేసుకుని పరీక్షలు వాయిదా వేయాలని కేంద్రానికి విన్నవించారు. ఈ మేరకు శుక్రవారం ఓ వీడియోను షేర్ చేశారు. ''ప్రియమైన విద్యార్థులారా.. మీ బాధను నేను అర్థం చేసుకోగలను. ఇప్పుడు మీరు అత్యంత క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. పరీక్షలు ఎప్పుడు, ఎక్కడ జరపాలి అనే విషయాలు మీకు మాత్రమే కాదు, మీ కుటుంబానికి కూడా ప్రధానమైన సమస్యగా పరిణమించాయి. మీరే రేపటి భవిష్యత్తు. భావి భారత నిర్మాణం మీ చేతుల్లోనే ఉంది. కాబట్టి మీ భవిష్యత్తును శాసించే ఏ నిర్ణయమైనా మీ అనుమతితోనే తీసుకోవాలి. అదే ముఖ్యం కూడా. ప్రభుత్వం మీ మొర ఆలకిస్తుందని ఆశిస్తున్నా. మీ ఇష్టానికి అనుగుణంగా నడుచుకుంటుందని భావిస్తున్నా. ఇదే ప్రభుత్వానికి నేనిచ్చే సలహా. ధన్యవాదాలు'' అని వీడియోలో పేర్కొన్నారు. కాగా జేఈఈ, నీట్ పరీక్షలు ఇప్పటికే రెండు సార్లు వాయిదా పడ్డాయి. పరీక్షల నిర్వహణ ఆలస్యం చేసే కొద్దీ విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటుందని కేంద్ర విద్యాశాఖ అభిప్రాయపడుతోంది.

పరిశ్రమల ఆటోమేషన్ పై
గీతం ప్రపంచ సదస్సు

విశాఖపట్నం : కోవిడ్-19 నేపద్యంలో పారిశ్రామిక రంగం స్థితిగతులు, వస్తు తయారీ రంగంలో నూతన పోకడలు, ఆటోమేషన్ ప్రాధాన్యత అనే అంశం పై గీతం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగే ప్రపంచ సదస్సు శుక్రవారం ప్రారంభమయింది. వర్చువల్ పద్ధతిలో జరుగుతున్న ఈ సదస్సులో మ్నొదటి రోజున వివిధ దేశాలకు చెందిన 700 మంది నిపుణులు పాల్గొన్నారు. గీతం వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ ముఖ్య అతిధిగా సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమలలో ఆటోమేషన్ కోవిడ్-19 కు ముందే ప్రారంభమైందని ప్రస్తుత పరిస్థితుల కారణంగా పరిశ్రమలన్నీ ఆటోమేషన్ తప్పనిసరి అని భావిస్తున్నాయన్నారు. దీనివల్ల ఉత్పాదక సామర్థం పెరగడంతో పాటు కొత్త తరహ ఉద్యోగ అవకాశాలు ఏర్పడతాయన్నారు. గీత ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ సి.విజయశేఖర్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.ధర్మరాజు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎమ్ఆర్ఎస్ సత్యనారాయణ, సదస్సు కన్వీనర్ డాక్టర్ బి.శ్రీనివాస ప్రసాద్, కో-ఆర్డినేటర్ డాక్టర్ సందీప్ అలంక తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ సిటీ ప్రాజెక్టు పనులను పరిశీలించిన కమిషనర్

విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ నందు పెండింగ్ లో వున్న స్మార్ట్ సిటీ ప్రాజెక్టు నందలి పలు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జి.వి.యం.సి. కమీషనర్ డా. జి. సృజన అన్నారు. నగరంలో శుక్రవారం పలు స్మార్ట్ సిటీ ప్రాజెక్టు పనులను జి.వి.యం.సి. కమీషనర్ పరిశీలించారు. ఈ ప్రాజెక్టు పనుల పరిశీలనలో కమీషనర్ ముందుగా జగదాంబ జంక్షన్ సమీపంనందు నిర్మాణంలో వున్న 100 కార్లు ఒకేసారి పార్కింగ్ చేసుకొనుటకు సామర్థ్యం గల బహుళ అంతస్తుల పార్కింగ్ ను పరిశీలించారు. నెల రోజుల వ్యవధిలో అన్ని సదుపాయాలతో కూడిన ఈ నిర్మాణం పూర్తికావాలన్నారు. అందుకు కావలసిన పనివాళ్ళను ఎక్కువగా ఉపయోగించి, వెంటనే ట్రయల్ రన్ కూడా జరపాలని సూపరింటెండింగ్ ఇంజనీర్ వినయ్ కుమార్ ను కమీషనర్ ఆదేశించారు. అనంతరం, ఎ.ఎస్. రాజా గ్రౌండ్ సమీపం నందు నిర్మాణం లో నున్న ఇండోర్ స్పోర్ట్స్ ఎరీనా పనులను పూర్తి చేసి స్పోర్ట్స్ ఎరీనాను సిద్ధం చేయాలన్నారు. అనంతరం, గాజువాక నడుపూరు హౌసింగ్ బోర్డ్ కాలనీ సమీపము నందు నిర్మాణంలో వున్న భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సూపరింటెండింగ్ ఇంజనీర్ వినయ్ కుమార్ ను కమీషనర్ ఆదేశించారు. నగరంలో పలుచోట్ల ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా, ప్రతిపాదించిన పలు ఫ్లై ఓవర్ నిర్మాణాలుకు గల స్థల పరిసరాలను గాజువాక మరియు మద్దిలపాలెం ప్రాంతాల వద్ద పరిశీలించారు. ఈ ఫ్లై ఓవర్ నిర్మాణాలకు కావలసిన కన్సల్టెన్సీ పనుల వివరాలను సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.వి.యన్. రవిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంగళపాలెం వద్ద నిర్మాణంలో వున్న వాటర్ సప్లై రిజర్వాయరు. పనులను పరిశీలించారు. ఈ రిజర్వాయరును త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి వస్తే ఇక్కడవున్న హౌసింగ్ కాలనీ ప్రజలకు మంచి నీటి సరఫరా అందించగలమని, అందుకు కావలసిన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.వి.యన్. రవిని ఆదేశించారు. ఈ అభివృద్ధి పనుల పరిశీలనలో సూపరింటెండింగ్ ఇంజనీర్లు వినయ్ కుమార్, కె.వి.యన్. రవి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, కన్సల్టెన్సీ ఏజెన్సీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రికి ఎంపీ బండి సంజయ్ ఫిర్యాదు

న్యూఢిల్లీ: శ్రీశైలం పవర్‌హౌజ్ ప్రమాద ఘటనపై కేంద్ర విద్యుత్ శాఖా మంత్రి రాజ్‌కుమార్ సింగ్(ఆర్కే సింగ్) తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సంస్థ భవిష్యత్తు కోసం ఇంజనీర్లు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ శుక్రవారం కేంద్ర మంత్రి ఆర్‌కే సింగ్‌ను కలిశారు. ఈ సందర్భంగా శ్రీశైల ప్రమాద ఘటనపై ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై తీవ్రంగా స్పందించిన ఆర్కే సింగ్.. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (సిఈఏ) ద్వారా విచారణ జరిపించి, కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని హైడ్రల్ పవర్ ప్రాజెక్టులను ఆడిట్ చేసి భద్రతా లోపాలపై విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చారు. కాగా ఆగస్టు 20న శ్రీశైలం పవర్ హౌజ్‌లో ప్రమాదం జరిగిన విషయం విదితమే. అధికారులు ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం.. హైడ్రో పవర్ టన్నెల్‌లో పని జరుగుతున్న సమయంలో సడన్‌గా మెషీన్‌లో ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఏఈ, డిఈ , ఏఏఈ లతో పాటు మొత్తం 9 మంది సిబ్బంది మృతి చెందారు.

ఎంపీలందరికీ కొవిడ్ పరీక్షలు

దిల్లీ: పార్లమెంట్ సమావేశాల నిర్వహణకు చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నాయి. కొవిడ్-19 నేపథ్యంలో అన్ని జాగ్రత్తలూ తీసుకుని ఈ సమావేశాలు నిర్వహించనున్నారు. వీటికి హాజరయ్యే ప్రతి ఒక్క పార్లమెంట్ సభ్యుడూ కరోనా పరీక్షలు నిర్వహించుకోవాలని స్పీకర్ ఓం బిర్లా సూచించారు. సమావేశాలకు 72 గంటల ముందు ఈ పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఎంపీలతో పాటు పార్లమెంట్ ఆవరణలోకి ప్రవేశించే వివిధ శాఖల అధికారులు, మీడియా ప్రతినిధులు, లోక్‌సభ సిబ్బంది, రాజ్యసభ కార్యదర్శులకు కూడా కరోనా పరీక్షలు నిర్వహించనున్నట్లు స్పీకర్ వెల్లడించారు. సెప్టెంబర్ 14 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఏర్పాట్లపై స్పీకర్ శుక్రవారం కేంద్ర ఆరోగ్యశాఖ, ఐసీఎంఆర్, ఎయిమ్స్, డీఆర్‌డీవో, దిల్లీ ప్రభుత్వ వర్గాలతో సుదీర్ఘ సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఆవరణలో భద్రతా తనిఖీలు అసలు టచ్ చేయకుండా నిర్వహించాలని నిర్ణయించారు.

షాక్! చెన్నై సూపర్ కింగ్స్ ఆటగాడికి కరోనా

12 మంది సహాయ సిబ్బందికీ పాజిటివ్?

దిల్లీ: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో అత్యంత విజయవంతమైన చెన్నై సూపర్ కింగ్స్‌కు టోర్నీ ప్రారంభం కాకముందే షాక్ తగిలింది. ఆ బృందంలో కొందరు సభ్యులు/సిబ్బంది కొవిడ్-19 బారిన పడ్డారని తెలిసింది. టీ20ల్లో టీమ్‌ఇండియాకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఒక పేసర్, సామాజిక మాధ్యమ సిబ్బంది, నిర్వాహక బృందంలోని సీనియర్ అధికారి, ఆయన సతీమణికి కరోనా వైరస్ సోకిందని సమాచారం. ధోనీ సేన ఈ నెల 21న దుబాయ్‌లో అడుగుపెట్టింది. ఆ తర్వాత బీసీసీఐ నిర్వాహక ప్రక్రియ ప్రకారం బృందానికి వరుసగా ఒకటి, మూడు, ఆరో రోజు ఆర్‌టీ పీసీఆర్ పరీక్షలు నిర్వహించారు. అందులోనే కొంతమందికి పాజిటివ్ వచ్చినట్టు దుబాయ్ వర్గాలు పీటీఐకి తెలిపాయి. 'టీమ్‌ఇండియాకు ఈ మధ్యే ఆడిన కుడి చేతి వాటం మీడియం పాస్ట్ బౌలర్ ఒకరు, సిబ్బందిలో కొందరికి కొవిడ్-19 సోకింది. సీఎస్‌కే నిర్వాహక బృందంలోని సీనియర్ అధికారి, ఆయన భార్యకు, సోషల్ మీడియా బృందంలో కొందరికి వైరస్ సోకింది' అని ఆ వర్గాలు తెలిపాయి. కాగా సిబ్బందిలో 12 మందికే కరోనా సోకినట్టు కొన్ని వెబ్‌సైట్లు రాస్తున్నాయి. ఈ మొత్తం విషయమై చెన్నై సూపర్ కింగ్స్ జట్టు యాజమాన్యం స్పందించాల్సి ఉంది. ఆటగాడు, సిబ్బందికి వైరస్ సోకడంతో సీఎస్కే బృందం సెప్టెంబర్ ఒకటి వరకు క్వారంటైన్‌లో ఉండాల్సి ఉంటుంది. కొవిడ్-19 బాధితులు మాత్రం అదనంగా మరో ఏడు రోజులు క్వారంటైన్‌లో ఉండాల్సిందే. మరోసారి పరీక్షించి... నెగెటివ్ వచ్చాకే వారు బయో బుడగలో అడుగుపెడతారు. మిగిలిన అందరికీ శుక్రవారం మరోసారి (నాలుగోసారి) పరీక్షలు నిర్వహిస్తారని తెలుస్తోంది. ఆ ఫలితాలు శనివారం వచ్చే అవకాశం ఉంది.

బీసీసీఐ నిబంధనల ప్రకారం దుబాయ్‌కి బయల్దేరే 24 గంటల ముందు ఆటగాళ్లకు రెండుసార్లు ఆర్‌టీ పీసీఆర్ పరీక్షలు చేశారు. అప్పుడు నెగెటివ్ వచ్చింది కాబట్టే అందరూ విమానంలో ప్రయాణించారు. అంటే దుబాయ్‌కి చేరుకున్నాకే వారికి కొవిడ్ సోకినట్టు భావిస్తున్నారు. కాగా చెన్నై సూపర్‌కింగ్స్‌లో టీమ్‌ఇండియాకు ఆడుతున్న ఇద్దరు మీడియం ఫాస్ట్ పేసర్లు దీపక్ చాహర్, శార్దూల్ ఠాకూర్. ఇద్దరిదీ కుడిచేతి వాటమే. శార్దూల్ ఏడాదిన్నరగా భారత జట్టుకు ఎంపికవుతుండగా తాజాగా ఎంపికైంది మాత్రం చాహరే కావడం గమనార్హం.

గ్రామ వాలంటీర్ కుటుంబ సభ్యులపై దాడి చేసిన నేరస్థుడిపై
తగిన చర్యలు తీసుకోవాలి

విశాఖపట్నం : విశాఖ జిల్లా, నిడిగట్టు పంచాయతీ, నేరెళ్ళవలస గ్రామానికి చెందిన గ్రామ వాలంటీర్ మూగి హేమలత కుటుంబ సభ్యులపై దాడి చేసిన నేరస్థుడిపై తగిన చర్యల తీసుకోవాల్సింది గా డిమాండ్ చేయుచున్నాము.

గత కొన్ని రోజులుగా వ్యక్తులపై, భారతీయ జనత పార్టీ మరియు జనసేన నాయకులపై వైయస్ఆర్‌సీపీ కేడర్ యొక్క నిరంతర మరియు క్రూరమైన దాడుల గురించి కమిషనర్ అఫ్ పోలీస్ వారి దృష్టికి తీసుకువెళ్లటం జరిగింది. మూగి హేమలత విశాఖపట్నం జిల్లాలోని నిడిగట్టు పంచాయతీలోని నెరెల్లా వలసా గ్రామంలో గ్రామ వాలంటీర్గా పనిచేస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఆ గ్రామానికి చెందిన వైయస్ఆర్ సిపి నాయకుడు ఊళ్ళ చిన్న, విలేజ్ సెక్రటేరియట్ కార్యాలయం కు వచ్చి ఆమెను వేధిస్తున్నారు. ఈ విషయం గురించి హేమలత తన భర్తకు చెప్పగా, ఊరి పెద్దలు చిన్నాని పిలిచి, హేమలతకి దూరంగా ఉండమని మందలించారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి తెచ్చినందుకు చిన్నా కోపంతో, హేమలత భర్త మూగి శ్రీనివాస్, మరియు అతని సోదరుడు మూగి ప్రసాద్, (జనసేన నాయకులు) ఇద్దరినీ చంపడానికి ఉద్దేశ్యంతో 2020 ఆగస్టు 27 న కత్తితో దాడి చేసాడు. ఇద్దరూ చాలా తీవ్రంగా గాయపడ్డారు. కాని దాడి నుండి బయటపడి కెజిహెచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దీనికి సంబంధించి, సెక్షన్ 307, హత్యాయత్నం కింద నేరస్థుడి అయిన చిన్నా పై చర్య తీసుకోవాలని మరియు హింసాత్మక వాతావరణాన్ని పెంపొందించుకుంటూ, ప్రోత్సహిస్తున్న వ్యక్తులపై కూడా చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్‌కి డిమాండ్ చేయడం జరిగింది.

గూగుల్ డెవలపర్ స్టూడెంట్ క్లబ్ లీడ్‌గా ఏయూ విద్యార్థిని

అభినందించిన ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ పేరి శ్రీనివాసరావు

ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని నూతేటి శ్రీ లాస్య ప్రతిష్టాత్మక గూగుల్ డెవలపర్ స్టూడెంట్స్ క్లబ్ లీడ్‌గా ఎంపికైంది. ఈ సందర్భంగా లాస్యను ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు తన కార్యాలయంలో అభినందించారు. ఇంజనీరింగ్ విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందిస్తూ, పరిశ్రమకు అనుగుణంగా తీర్చిదిద్దే దిశగా ఈ క్లబ్ పనిచేస్తుంది. గూగుల్ సంస్థ రెండు దశల్లో ఇంటర్వ్యూ నిర్వహించి లాస్యను ఎంపిక చేస్తుంది.దేశవ్యాప్తంగా గూగుల్ సంస్థ కేవలం 266 మందిని ఎంపిక చేయగా వీరిలో శ్రీ లాస్య ఒకరు. ఎంపిక ప్రక్రియలో గూగుల్ సంస్థ కొన్ని సాంకేతిక అంశాలపై వీడియోలు తీర్చిదిద్ది పంపాలని కోరింది. దీనిలో ఎంపికైన వారితో రెండో దశ మౌఖిక పరీక్షను జరిపారు. సాంకేతిక అంశాలతో పాటు, భాష నైపుణ్యం, నాయకత్వ లక్షణాలు వంటివి పరీక్షించారు. గూగుల్ సంస్థ సిబ్బంది నేరుగా ఈ ఇంటర్వ్యూ నిర్వహించి లాస్యను ఎంపిక చేశారు. ఏడాదికాలంపాటు లాస్య ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు అధునాతన సాంకేతికతల అభివృద్ధి, గూగుల్ విద్యార్థులకు అందిచే సేవలు పూర్తిస్తాయిలో వినియోగించుకుంటూ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం జరుగుతోంది.దీనికి అవసరమైన సాంకేతిక సహకారాన్ని గూగుల్ అందిస్తుంది.

నాన్న ఆరోగ్యం
మెరుగవుతోంది : ఎస్పీ చరణ్

చెన్నై: కరోనాతో పోరాడుతూ చెన్నై ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ప్రముఖ గాయకుడు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు.

''కరోనాతో బాధపడుతూ ఎంజీఎం హెల్త్‌కేర్‌లో చేరిన ఎస్పీ బాల సుబ్రహ్మణ్యంకు వెంటిలేటర్, ఎక్మో సహాయం చికిత్స కొనసాగుతోంది. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. వైద్యులు అడిగిన దానికి ఆయన స్పందిస్తున్నారు. ఫిజియోథెరపీ చికిత్స కూడా చేస్తున్నాం. వైద్య నిపుణుల బృందం ఎప్పటికప్పుడు ఎస్పీబీ ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తోంది'' అని ఎంజీఎం ప్రకటనలో తెలిపింది. మరోవైపు ఎస్పీబీ తనయుడు ఎస్పీ చరణ్ కూడా తన తండ్రి ఆరోగ్యంపై స్పందించారు. 'నాన్న ఆరోగ్యం రోజు రోజుకీ మెరగవుతోంది.

తమిళనాడు కాంగ్రెస్ ఎంపీ మృతి

కరోనాతో పోరాడుతూ కన్నుమూత

చెన్నై : తమిళనాడు కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు, కన్యాకుమారి కాంగ్రెస్ ఎంపీ హెచ్ వసంత్‌కుమార్ (70) శుక్రవారం మరణించారు. కోవిడ్-19కు చికిత్స పొందుతూ చెన్నైలోని అపోలో ఆస్పత్రిలో ఆయన తుదిశ్వాస విడిచారు. వసంత్‌కుమార్‌కు ఎక్మో పరికరంతో అపోలో వైద్యులు చికిత్స అందించారు. కోవిడ్-19 లక్షణాలు తీవ్రం కావడంతో ఈనెల 10న ఆయనను ఆస్పత్రికి తరలించారు. మూడు వారాల పాటు కరోనా వైరస్‌తో పోరాడిన వసంత్‌కుమార్ శుక్రవారం సాయంత్రం 6.56 గంటలకు మరణించారని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. తమిళనాడులో అతిపెద్ద గృహోపకరణాల రిటైల్ చైన్ వసంత్ అండ్ కోను ఆయన స్థాపించారు. వసంత్‌కుమార్ తమిళనాడు కాంగ్రెస్ కమిటీ మాజీ చీఫ్ కుమారి అనంతన్ సోదరుడు కాగా తెలంగాణ గవర్నర్ తమిళిసై ఆయన సమీప బంధువు.

2006లో వసంత్‌కుమార్ తొలిసారిగా నంగునెరి నియోజకవర్గం నుంచి తమిళనాడు అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2016లో తిరిగి అదే నియోజకవర్గం నుంచి గెలుపొందారు. ఆ తర్వాత ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కన్యాకుమారి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ★ Phone : 2564353, Fax : 0891-2569004 ★ e-mail: vijayabhanudaily@gmail.com